నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 24 జనవరి 2025 | www.navatelangana.com

ప్రజల పత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కష్టజీవుల, కార్మికుల, ఉద్యోగుల పత్రిక నవతెలంగాణ అని దామరగిద్ద సెక్రెటరీ విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ పాటిల్ అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నవతెలంగాణ ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్నదన్నారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ముందుకు సాగుతున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ, నవతెలంగాణ విలేకరి అరుణ్, లక్ష్మణ్, గౌతమ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా నాఫేడ్ వారిచే కందుల కొనుగోలు కేంద్రాన్ని ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మెన్ నిర్మల జయ ప్రకాష్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలన్నారు. అదేవిధంగా రైతులకు ఏ విధమైన నష్టం జరగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఏఎంసీ చైర్మన్ సడాకుల కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ కంది కృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న, మంజీరా రైతు సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, రైతు సంఘం సెక్రటరీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు విస్తృత ప్రచారం





- సోషల్ మీడియాలో ఆకట్టుకుంటున్న పోస్టులు
- చిత్రీకరించిన పాటల్ని ఆవిష్కరించిన చుక్క రాములు
- పీఎన్‌ఎం కళాకారుల వీధి నాటకాలు
- రాత్రింబవళ్లు ఎర్ర జెండాలు...తోరణాలు కట్టిన కార్యకర్తలు
- మహాసభల ఏర్పాట్లలో నిమగ్నమైన పార్టీ శ్రేణులు
- కొనసాగుతున్న విరాళాల అందజేత కార్యక్రమం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జయప్రదం కోసం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 25-28 తేదీల్లో బహిరంగ సభ, ప్రతినిధుల సభలకు సర్వం సిద్ధం చేశారు. ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, విరాళాల సేకరణ, జెండాలు, తోరణాలు, హోర్డింగ్స్ అలంకరణ పనుల్లో పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యాయి. మరో పక్క మహాసభల జయప్రదం కోసం జరుగుతున్న ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాల్ని సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసేందుకు సోషల్ మీడియా టీమ్ కృషి చేస్తోంది. మహాసభల సందర్భంగా ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ప్రజా సాంస్కృతికోత్సవాలను నిర్వహిస్తున్నారు. తొలిసారిగా సంగారెడ్డి జరగబోతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు రాష్ట్రంలో అత్యద్భుతంగా నిర్వహించేందుకు ఆహ్వాన సంఘం శక్తి వంచనలేకుండా కృషి చేస్తుంది.

సోషల్ మీడియా టీమ్ గుడ్ ఎఫెర్ట్

రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం రెండు నెళ్లుగా ఏర్పాట్లు, ప్రిపరేషన్, ప్రచారం, విరాళాల సేకరణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంగారెడ్డి పారిశ్రామిక ప్రాంతం కావడంతో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఆత్మీయ ఆతిధ్యాన్నిస్తుంది. మహాసభలకు సంబంధించిన కార్యక్రమాల్ని వీడియో పోటోల రూపంలో చిత్రీకరించి అందమైన డిజైన్లతో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా మహాసభల ఇంచార్జి పిట్టల రవి, నాయకులు ఆర్ బానుప్రసాద్, బొజ్జ ఆశన్న, కోడూరి సురేష్, సురేష్, కుందూరు విష్ణు, కుందూరు శివ, కుందూరు శంకర్ కృషి చేస్తున్నారు. కేవల్ కిషన్ భవన్‌లో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. పోటోలు, వీడియోలు తీసి మహాసభల ప్రత్యేకత, ప్రాధాన్యతను తెలిజయేసేలా పోస్టులు తయారు చేసి వివిధ గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్చందంగా విరాళాలు అందజేస్తున్న దృష్యాలను పోటో, వీడియో రూపంలో ప్రచారం చేస్తున్నారు. 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ నాయకుల వాయిస్‌తో వీడియో తయారు చేసి ప్రచారం చేస్తున్నారు. చిన్న పిల్లలు సైతం మహాసభల్ని జయప్రదం చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరుతూ తయారు చేసిన పోస్టులు ఎంతో వైరల్ అవుతున్నాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతి పరులు మహాసభలకు సంబంధించిన వివిధ పనుల్లో నిమగ్న శ్రమపడుతున్నారు. వాటిని సైతం చిత్రీకరించి పోస్టులు తయారు చేసి వాట్సఫ్ గ్రూపుల్లో షేర్ చేస్తుండడంతో మరింత ఉత్సహంతో పార్టీ శ్రేణులు పాల్గొంటున్నారు.





ప్రత్యేక పాటల చిత్రీకరణ...ఆవిష్కరణ

సోషల్ మీడియా టీమ్ మహాసభలకు సంబంధించిన ప్రత్యేకంగా పాటలను చిత్రీకరించింది. మహాసభల జయప్రదం కోసం సీబీఎల్ కంపెనీలో ప్రత్యేకంగా పాటల్ని చిత్రీకరించారు. ఆ పాటలను గురువారం జరిగిన ఆహ్వాన సంఘం సమావేశంలో చైర్మన్ చుక్క రాములు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, పీఎస్‌ఎం రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, సోషల్ మీడియా ఇంచార్జి పిట్టల రవి పాల్గొన్నారు.



ప్రజా సాంస్కృతికోత్సవాలతో జోష్

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సందర్భంగా ప్రజా నాట్య మండలి నిర్వహిస్తున్న ప్రజా సాంస్కృతికోత్సవాలతో మహాసభలకు జోష్ వచ్చింది. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహా సెంటర్‌లో ప్రారంభమైన సాంస్కృతికోత్సవాల్లో హైదరాబాద్, బి.స్టూడియో హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, సంగారెడ్డి జిల్లాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన వీధినాటికలు సభికుల్ని ఎంతో ఉత్తేజ పరిచాయి. వీధి నాటికల్లోని పలు సన్నివేశాలు ప్రజల్ని ఆలోచింపచేశారు. చైతన్యపర్చి ప్రశ్నించే, పోరాడే శక్తుల్ని ప్రోత్సహించేలా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. ప్రారంభసభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య హాజరై ప్రసంగించారు. శ్రమ నుండి పుట్టిన పాటా ఆటా మాటా పోరాట ఆయుధాలని అభివర్ణించారు. ప్రజా పోరాటాలు, ఉద్యమాల నుంచే అనేక మంది గొప్ప గొప్ప కళాకారులు పుట్టుకొచ్చారన్నారు. శుక్రవారం కూడా సాంస్కృతికోత్సవాలు కొనసాగనున్నాయి.

కొనసాగుతున్న విరాళాల సేకరణ

మహాసభల జయప్రదం కోసం స్వచ్ఛందంగా ప్రజల నుంచి విరాళాలు అందుతున్నాయి. అమీన్‌పూర్, బీరంగూడ ఏరియా శాఖ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలను ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు, వైస్ చైర్మన్ జే.మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శి జయరాజ్‌కు అందజేశారు. అదే విధంగా అమీన్‌పూర్, భ్రమరాంభిక నగర్ కాలనీలో ఇంటింటికీ విరాళాల కార్యక్రమంలో సేకరించిన రూ.305000 నగదును అందజేసిన వారిలో ఆ ప్రాంత నాయకులు పాండురంగారెడ్డి, నాయిని నర్సింహ్మారెడ్డి, మాదవి ఉన్నారు.

మహాసభల పన్నుల్లో రాత్రింబవళ్లు కష్టపడుతున్న పార్టీ శ్రేణులు

రాష్ట్ర మహాసభల నిర్వహణను చాలెంజ్‌గా తీసుకున్న ఆహ్వాన సంఘం మహాసభల పనుల్లో యావత్ పార్టీ శ్రేణుల్ని భాగస్వామ్యం చేస్తుంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆహ్వాన సంఘం చైర్మన్‌గా ఉన్న చుక్క రాములు, ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, రామచంద్రం, అతిమేల మాణిక్, జి.సాయిలు, ఎం.నర్సిములు, సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, జోగిపేట, నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, ఎం.యాదగిరి, నాగేశ్వర్‌రావు, మహిపాల్, విద్యాసాగర్, రమేష్, పార్టీ సీనియర్ నాయకులు వాజీద్ అలీ, నాయకులు పాండురంగారెడ్డి, బాగారెడ్డి, రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మాదవి, రేవంత్‌కుమార్, కృష్ణ, ఆహ్వాన సంఘం నాయకులు అశోక్, రాజయ్య, రమేష్‌గౌడ్, బాబురావు, మహేష్, మద్దూరు బాలరాజు, శివకుమార్, సాయిలు, దత్తు, మమత, లక్ష్మణ్, యాదయ్య, శ్రీను, దాసు ఇతర కార్యకర్తలు రాతింబవళ్లు కష్టపడుతున్నారు. వివిద రకాల పనులు, ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

తగ్గేదిలే ఎర్రజెండా

మానవాలికి కమ్యూనిస్టులు అవసరం
ఎర్రజెండా పోరాటాలకు నా మద్దతు
ప్రజా సాంస్కృతికోత్సవాల్లో ప్రజావాగ్గేయ కారులు గోరేటి వెంకన్న



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"తగ్గేదిలే పుష్ప... కాదు తగ్గేదిలే ఎర్రజెండా" మానవాలికి కమ్యూనిస్టులు అవసరముంది అని ప్రజా వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ఈ నెల 25-28 తేదీల్లో సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రజా సాంస్కృతికోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాటా-పాటా-ఆటా ద్వారా ఆయన సభను ఉర్రూతలూగించారు. ప్రపంచ శాంతి కోసమే కాదు ప్రజల మధ్య సామరస్యం కోసం కమ్యూనిస్టులు ఉండాలని ఆకాంక్షించారు. కమ్యూనిస్టులు ఏ మతానికి వ్యతిరేకం అనుకూలంగా ఉండరని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పని విధానం కోసం పోరాడిన వీరుల రక్తంలో తడిసిన ఎర్రజెండా ఫలితంగానే కార్మికులకు స్వేచ్ఛ లభించిందన్నారు. అబద్దాలతో ప్రజల్ని బలహీనుల్ని చేయాలని చూస్తున్న పరిస్థితుల్లో ప్రజల పక్షాన గొంతెంతి ఆడిపాడుతున్న పీఎస్‌ఎం కళాకారులకు అభినందనలు తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య, బీంరెడ్డి నర్సింహ్మారెడ్డి మార్గంలో ప్రజల కోసం సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాలకు మద్దతుగా ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం "గల్లీ చిన్నది గరీబోళ్ల కథ పెద్దది" అనే పాట పాడుతూ కళాకారులతో కలిసి గోరేటి వెంకన్న ఆడిపాడి చిందేశారు. గోరేటి ఆటా పాటా మాటలతో సభికులు కేరింతలు కొడుతూ వారితో కలిసి గంతేశారు.

జోగిపేట 3,6,12,17 మున్సిపల్ వార్డుల్లో సభలు



నవతెలంగాణ-జోగిపేట : అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 3,6,12, 17 వార్డుల్లో గురువారం ప్రజాపాలన వార్డు సభలు నిర్వహిం చారు. 17వ వార్డులో తూర్పు గౌని ముదిరాజ్ సంగం భవనంలో కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు.12 వార్డులో కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఆరో వార్డులో వైస్ చైర్మెన్ ప్రవీణ్ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు. మూడో వార్డులో కౌన్సిలర్ మాధవి వెంకటేశ అధ్వం ర్యంలో సభను నిర్వహించారు. పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను చదివి, దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్.జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వసంతకుమారి, కమిషనర్ తిరుపతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, ఆయా వార్డుల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు

- ఈనెల 26 నుంచి నాలుగు పథకాలకు శ్రీకారం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర

నవతెలంగాణ-జోగిపేట

పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు శకుస్థాపనలు చేస్తామని రాష్ట్ర వైద్యరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని నేరేడిగుంట గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 26న ప్రభుత్వం ప్రారంభించే నాలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమాల గురించి వివరించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డులు ఇస్తామన్నారు. నేరేడిగుంట గ్రామంలో 1994లో దళితులకు కేటాయించిన 5 ఎకరాల భూమిలో అర్హులైన వారిని గుర్తించి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. స్థల సర్వేను వెంటనే చేపట్టాలని ఆర్డీఓను ఆదేశించారు. నేరేడిగుంట పీహెచ్సీకి శంకుస్థాపన చేస్తామన్నారు. నేరేడగుంట నుంచి మొక్కగూడెం మీదుగా బ్రాహ్మణపల్లి వరకు రోడ్డు, నేరేడుగుంట -ఎర్రారం రోడ్డుకు వరకు రోడ్డుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గ్రామం లో 2 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాన న్నారు. ప్రతి పేదవానికి ప్రజాప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మెప్మా పీడీ గీత, జోగిపేట ఆర్డీఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్, ఎంపీడీవో రాజేష్, రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, కాంగ్రెస్ నాయకులు వీర్ మల్లప్ప, రాజిరెడ్డి, గాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



ఇంటి స్థలాలు కేటాయించాలని ఉద్యమకారుల నిరసన



నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారికి 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఆరోపిస్తూ మండలంలోని దోమడుగు అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారులు గురువారం నిరసన తెలిపారు. తమ న్యాయమైన కోరికను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తహసీల్దార్ గంగాభవానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.. ఎన్నో అష్టకష్టాలు పడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి.. రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం తమను గుర్తించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని.. ఆశించినా ఇప్పటివరకు ఉద్యమకారుల విషయంలో సీఎం ఎక్కడ కూడా మాట్లాడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు 250 గజాల ఇంటి స్థలాలను కేటాయించి డబల్ బెడ్ రూమ్ మంజూరి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ రెడ్డి, దర్గా శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, మంగయ్య గోపాల్, కాశీశ్వర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో అధికారుల నిలదీత

- ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో పని చేయని వారికి ఆత్మీయ భరోసానా?
- రెండు గంటల పాటు నెలకొన్న గందరగోళం
- దగ్గర ఉండి చేయిస్తానని నచ్చజెప్పిన ఎంపీడీవో

నవతెలంగాణ-ఝరాసంగం

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చేపడుతున్న ప్రజాపాలన గ్రామసభ మూడోరోజు అధికారుల నిలదీత మధ్యన కొనసాగింది. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని జీర్లపల్లి, కక్కర్ వాడ, మేదపల్లి, గినియార్‌పల్లి, గంగా పూర్, కొల్లూర్, ఏడాకుల పల్లి గ్రామాల్లో గురువారం అధికారులు గ్రామ సభలను నిర్వహించారు. జీర్లపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీశారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల కోసం ధరాఖాస్తు చేసుకున్న తమ పేర్లు లిస్టులో రాలేదని అధికారులతో వాగ్వివాదం చేశారు. ఇళ్ళ వద్దకు వచ్చి ఫోటోలు తీసుకన్నా.. తమను అర్హులుగా గుర్తించకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీలో పనులు చేయకున్నా వారి పేర్లు లిస్టులో ఎలా వచ్చాయన్నారు. ఎంపీడీవో గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఉన్నా.. ఇంతవరకు గ్రామానికి రాలేదని సభలో గ్రామస్తులు ఆరోపించారు. చివరకు ఎంపీడీవో కల్పించుకొని తాను దగ్గర ఉండి అర్హులకు అందరికీ సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. దాంతో లబ్దిదారులు సద్దుమణిగారు. గ్రామస్తుల ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానలు ఇవ్వలేక అక్కడి నుంచి వెళ్ళిపోయారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏక్బల్ జానీ, ఎంపీడీవో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో స్క్రాప్ గోదాం దగ్ధం

రెండు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది
ఊపిరి పీల్చుకున్న ప్రజలు



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలోని బస్ డిపో ఎదుట ఉన్న స్క్రాప్ గోదాం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్క్రాప్ గోదాంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఇది గమనించిన నిర్వాహకులు అటువైపు నుంచి వెళ్తున్న ప్రజలు ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో రెండు ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పి వేశాయి. స్క్రాప్ గోదాం ఇండ్ల మధ్య ఉండడంతో మంటలు ఆరిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన స్క్రాప్‌ను పరిశీలించారు. బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

అభివృద్ధిలో అగ్రగామిగా అమీన్‌పూర్ మున్సిపాల్టీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.6.82 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపాల్టీని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో రూ.6 కోట్ల 82 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు పనులకు స్థానిక మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం లాలా బావి కాలనీలో నూతనంగా నిర్మించిన రిజర్వాయర్ నుంచి మంచినీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న రక్షిత మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. ఐదు భారీ రిజర్వాయర్ నిర్మించి ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్లు అందిస్తున్నామన్నారు. ప్రతీ కాలనీలో సీసీరోడ్లు వీధిదీపాలు. పార్కుల నిర్మించి.. అభివృద్ధిలో ప్రతీ ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, వైస్ చైర్మెన్ నర్సింహా గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండ్రి ఆశయ సాధన కోసమే జాబ్ మేళా

- టీజీఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్
- జాబ్‌మేళాకు విశేష స్పందన
- హాజరైన 110 కంపెనీల హెచ్‌ఆర్లు.. 500 మంది యువకులకు ఉద్యోగాలు



నవతెలంగాణ-జహీరాబాద్

తన తండ్రి మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ ఆశయ సాధన కోసమే మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్టు టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణం లోని ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో మహమ్మద్ ఫరీదోద్దీన్ మెమోరియల్ మెగా జాబ్‌మేళాను తన సోదరి డాక్టర్ ఆపియా తంజీంతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి కుటుంబ సభ్యులతో కలిసి కూర్చున్నప్పుడు ఒకే మాట చెప్పేవారని.. తన చుట్టుపక్కల ఉన్న వారు కూడా సుఖసంతోషాలతో ఉండేటట్లు చూసుకోవాలని.. తన నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించి వారికి ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించేవారన్నారు. ఆయన ఆశయ సాధన కోసమే మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మారుమూల ప్రాంతమైన జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు రాష్ట్రం నలు మూలల నుంచి వివిధ పరిశ్రమల నిర్వాహకులు, హెచ్‌ఆర్ సిబ్బందిని పంపించడం ఆనందంగా ఉందన్నారు. జహీరాబాద్ ప్రజల కు నిరుద్యోగులకు చక్కటి సదవకాశం కల్పించాలన్న లక్ష్యంతో తన తండ్రి అభిమానులు ఎంతోమంది ఈ జాబ్‌మేళాను దిగ్విజయం చేసేందుకు రాత్రింబవళ్లు కష్టపడ్డార న్నారు. ఈ జాబ్‌మేళాలో మొత్తం 110 పరిశ్రమల నిర్వాహకులు 600 మందికి పైగా యువతను ఉద్యోగాల కోసం ఎంపిక చేసుకున్నారన్నారు. అందులో 360 మంది యువకులకు స్పాట్లోనే నియామక పత్రాలను అందజేశారన్నారు. మిగతా వారికి వివిధ కంపెనీలు వారం రోజుల్లో నియామక పత్రాలను అందజేయ నున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రాజేందర్ దిశెట్టి, డాక్టర్ రవి కరణ్, డాక్టర్ నవాజ్, డాక్టర్ బ్రహ్మానందరెడ్డిలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాబ్‌మేళా నిర్వాహకులు మన్నాన్, మహమ్మద్ ఇమ్రాన్,మహమ్మద్ కీసర్, మహమ్మద్ కుతుభోదిన్, అబ్దుల్ బాసిత్, మహమ్మద్ నసీర్, మహమ్మద్ సమీ, రాములు నేత, మహమ్మద్ జహంగీర్, శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, మహమ్మద్ మతిన్, బాల్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు న్యూలాండ్ కార్మికుల విరాళం



నవతెలంగాణ-గుమ్మడిదల

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల జయప్రదానికి మండల పరిధిలోని బొంతపల్లి న్యూలాండ్ పరిశ్రమ కార్మికులు తమ వంతు సాయం చేశారు. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్యక గురువారం విరాళాలు అందజేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ.. ఇవి రాష్ట్ర ప్రజల భవిష్యత్తు నిర్ణయించే మహాసభలన్నారు. ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై ఈ మహాసభల్లో లోతుగా విశ్లేషిస్తారన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విధానాలు జరిపే ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. గతంలో బెంగాల్, కేరళ త్రిపుర రాష్ట్రాల్లో ప్రత్యామ్నాయ విధానాలను అమలు పరిచిన చరిత్ర సీపీ ఐ(ఎం)కు ఉన్నదన్నారు. అలాంటి పార్టీకి సంబంధించిన మహాసభల్లో మొదటి రోజు భారీ బహిరంగ సభ జరుగుతుందని దానికి ముఖ్యఅతిథిగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరవుతునారన్నారు. మొదరోజు ఐబి నుంచి వేలాది మందితో భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రజలు భారీ ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్, ఝరాసంగం



స్థానిక క్యాంపు కార్యాలయంలో ఝరాసంఘం మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మాణిక్‌రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశంతో కలిసి గురువారం పంపిణీ చేశారు. 13 మంది లబ్ధిదారులకుగాను మొత్తంగా రూ.3,55,500 విలువ గల చెక్కు లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి, మండల పార్టీ అధ్యక్షులుకి, నాయకులకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పండరినాత్, మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, పట్టణ అధ్యక్షులు ఈజాస్ బాబా,శ్రీనివాస్ రెడ్డి, శంకర్,గోపాల్ కృష్ణ, వెంకట్ రెడ్డి ,శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాల్లో అతిథిగా రామచంద్రాపురం విద్యార్థిని

నవతెలంగాణ-రామచంద్రాపురం



ఢిల్లీలో జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అతిథిగా పాల్గొనే అరుదైన అవకాశం రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్వేతకు దక్కింది. శ్వేత రామచంద్రాపురం బీసీ బాలికల హాస్టల్‌లో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువులో చూపిన ప్రతిభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన పీఎం యశస్వి స్కీం వారు ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో అతిథిగా పాల్గొనే అరుదైన అవకాశాన్ని కల్పించారు. సంగారెడ్డి జిల్లా నుంచి ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో శ్వేత పాల్గొననున్నారు. శ్వేత ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు రాథోడ్, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు సౌభాగ్య, ఉపాధ్యాయులు, బీసీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ వెంకటలక్ష్మి హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



రెవెన్యూ అధికారుల క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రెవెన్యూ అధికారుల క్యాలెండర్ డైరీని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం విష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్, రాజు పాటిల్, మాధవరెడ్డి, రాజు రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు న్యాయవాది సంగన్న, రమేష్ చౌహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30 వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 30వ తేదీ వరకు ఆర్టీసీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు స్థానిక ఆర్టీసీ డిఎం జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో జనవరి 01 నుంచి 31 వరకు నేషనల్ రోడ్డు సేఫ్టీ నెలగా పాటిస్తారన్నారు. అందులో భాగంగా ప్రారంభ కార్యక్రమం, ఫ్యామిలీ మీటింగ్, మెడికల్ ఆక్టివిటీస్, బ్లడ్ క్యాంపులు తదితర కార్యక్రమాలు ఈనెల లోపల నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అందులో భాగంగా జహీరాబాద్ డిపోలో ఉచిత మెడికల్ పరీక్షలు నిర్వహించడానికి లలిత హాస్పిటల్ డాక్టర్ ఆల్ఫియా కాకి ఎండి జనరల్ ఫిజీషియన్, న్యూట్రిషన్ స్పెషలిస్ట్ సానుకూలంగా స్పందించారన్నారు. దాంతో నేడు(శుక్రవారం) జహీరాబాద్ డిపోలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని డిపో ఉద్యోగస్తులందరూ వినియోగించుకోవాలన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-మనూర్

మండల పరిధిలోని తొర్నల్ గ్రామానికి చెందిన ఇమామ్ సబ్ కూతురు వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకలోరాష్ట్రయూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ , యువ నాయకులు సాగర్ షెట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు మల్లికార్జున్ పాటిల్, సంగారెడ్డి, సంగుపాటిల్, ఖలీద్, సంతోష్ పాటిల్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నాగలిగిద్ద పోలీస్ స్టేషన్ ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగలగిద్ద పోలీస్‌స్టేషన్‌ను నేడు(శుక్రవారం) ప్రారంభించను న్నట్టు ఎస్ఐ సాయిలు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎస్పీ రూపేష్, ఆర్డీవో అశోక చక్రవర్తి, డీఎస్పీ వెంకటరెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, తదితర అధికారులు హాజరవుతున్నారన్నారు.



ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు అందజేత

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తొగర్‌పల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్రల్ల రవి తన సొంతనిధులతో ఆరు ఫ్యాన్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మానవ మనుగడను దిశ నిర్దేశం చేసేది విద్యార్థి దశనే అన్నారు.విద్యార్థులుకు ఇబ్బంది కలగకుండా తనవంతుగా సాయం చేశానాన్నరు. పాఠశాల బృందం, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓ వైపు కాలుష్యం.. మరో వైపు ప్రమాదాలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



పారిశ్రామికవాడలోని లీ ఫార్మా పరిశ్రమ ఓ వైపు కాలుష్యం వెదజల్లుతున్నదని.. మరోవైపు పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని.. కాబట్టి వెంటనే ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం బీజేపీ సీనియర్ నాయకుడు మద్దూరి పటేల్ బాలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిశ్రమ వాయుకాలుష్యం వెదజల్లుతూ ఘాటైన వాసనలతో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నదన్నారు. అంతేకాకుండా ఆ పరిశ్రమలో తరచూ ప్రమాదాలు జరిగి.. అమాయక కార్మికులు ప్రానాలు కోల్పోతున్నారన్నారు. వెంటనే సదరు పరిశ్రమ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదుచేయాలన్నారు.ఈ విషయమైకలెక్టర్‌కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామన్నారు.



సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తాం

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరే విధంగా కట్టుదిట్టమైన చర్యలను చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని గడి 21వ వార్డులో ఇందిరమ్మ గృహాల కోసం రుణాలు మంజూరు చేయుటకు, కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు రేషన్‌కార్డుల్లో కొత్త పేర్లను నమోదు చేయుటకు దరఖాస్తులు తీసుకున్నారు. వార్డులోని ప్రజలతోని ప్రభుత్వ పథకాల గురించి వివరించి ప్రతి ఒక్కరికి అందేలా లబ్ధిదారుల చేత దరఖాస్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కందెం నర్సింహులు, యూత్ కాంగ్రెస్ నాయకుడు నాగిరెడ్డి, అతీర్ గ్గౌరి, పండు యాదవ్, పవన్, ప్రదీప్, అష్ఫక్ పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

- డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి
- షాహిన్ విద్యాసంస్థలవారు చేస్తున్న కృషి అభినందనీయం

నవతెలంగాణ-జహీరాబాద్



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. స్థానిక షహీన్ పాఠశాలలో అన్యువల్ స్పోర్ట్స్ క్రీడలను గురువారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఏ రంగంలో రాణించగలుగుతారో అధ్యాపకులు గుర్తించి ప్రోత్సహిస్తే.. వారు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎగగలుగుతారన్నారు. షహీన్ విద్యా సంస్థలవారు క్రీడల అభివృద్ధికి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. దాంతో విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు సామాజిక స్పృహ కూడా పెరుగుతుందన్నారు. ఇటీవలే షాహిన్ టాలెంట్‌టెస్ట్‌లో ఎంతో మంది విద్యార్థులు పాల్గొని నైపుణ్యతను కనబర్చి.. ఉచిత విద్యను పొందేందుకు కృషి చేశారన్నారు. షాహిన్ విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ.. తమ పాఠశాలల్లో తండ్రులు లేని చిన్నారులకు 50 శాతం రాయితీ ఇస్తున్నట్టు తెలిపారు. విద్యా విధానంలో నూతన ఒరవడులను తీసుకువచ్చేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించేందుకు జిల్లా వ్యాప్తంగా కృషి చేస్తున్నామన్నారు. దానికి ప్రజల సహకారం, విద్యార్థుల, తల్లిదండ్రుల సహకారం కూడా బాగా ఉందన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రిజ్వాన్ కాసి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి

- కబ్జా చేస్తున్న ఇతర గ్రామాలపై వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని మచ్నూర్ గ్రామంలో గల ప్రభుత్వ భూమి సర్వే నెం 100లో ఇండ్ల స్థలాలను కేటాయించాలని స్థానిక తహసీల్దార్ తిరుమలరావుకు గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందజేశారు. గురువారం మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామసభకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావుతో కలిసి గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. గ్రామంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ కులాల్లో కుటుంబాలు ఎక్కువైనందున ఇరుకైన ఇండ్లలోనే నివాసం ఉంటు న్నామని.. కాబటి ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతిలో పేర్కొన్నారు. అంతేకాకుండా ఇత ర గ్రామాల వారు తమ గ్రామంలో కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యను సాధ్యమై నంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు తహసీల్దారు కు ఆదేశించారు. ప్రజా పాలన గ్రామసభల అనంతరం సమ స్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం, గ్రామస్తులు దేవిపుత్ర ఉన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-గుమ్మడిదల

యువజన వారోత్సవాల ముగింపుతోపాటు.. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల ప్రతినిధి మంద భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో నడవాలన్నారు. ఆయన ఆశయాలు నెరవేర్చే దిశగాయువజన సంఘాల సభ్యులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, సామాజిక సేవాకార్యక్రమాలపై నిరంతరం పనిచేయాలని కోరారు. గ్రామీణస్థాయి పేద, బీద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అధికారులకు ప్రజలకు వారధిగా ఉండి సామాజిక సేవా కార్యక్రమాల్లో స్ఫూర్తిదాయకంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, యువజన సంఘాల సభ్యులు చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్, వీఏ ఎల్లయ్య, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వర్తక సంగం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, ప్రవీణ్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి హిందూవాహిని ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని మాజీ జిల్లా అధ్యక్షులు, బీజేపీ నాయకులు పెట్లోళ్ల సమరసింహ రెడ్డి మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ దేశానికి చేసిన సేవ వర్ణనాతీతమన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని పట్టణ నాయకుడు గారెలా విష్ణు, సాయికిరణ్, గౌతమ్, శివ శంకర్, వరప్రసాద్, లడ్డు అవన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ద్వారకా రవి, నేతాజీ నగర్ 20వ వార్డు బిజెపి ఇంచార్జ్ శివంగుల నాగరాజ్ ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్, కశినివాసు, డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, శ్రీపతిరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో భారత స్వతంత్ర సమరయోధుడు, అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు నివాళ్లర్పించారు. బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, నీలోత్పల్ రెడ్డి, సుజాత, సంతోష్, మంజుల రెడ్డి, లలిత, పావని, మొదలగువారు పాల్గొన్నారు.









అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీలో గురువారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రతీ పథకమందే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను త్వరలోనే అమలు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నారాయణఖేడ్ మండల పరిధిలో వెంకటాపూర్, పోతనపల్లి, ఈదుల్ తండా, రుద్రారం, పోతనపల్లి ఆర్, చల్లగిద్దతాండ, సర్దా పూర్, బానాపూర్ గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధికారులు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, మాణిక్యం మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై స్పష్టత కరువు



నవతెలంగాణ-ఝరాసంగం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై సరైన స్పష్టత లేదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆరోపించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడా రు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు, రైతు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను అందజేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజే యడం జరిగిందన్నారు. ఇందిరమ్మ పేరు బాగుండాలంటే పారదర్శ కంగా ఇందిరమ్మ ఇళ్ళ ఎంపిక ప్రక్రియ జరుగాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ సుధాకర్, ఎపివో రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వీరేశం, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మాజీ సర్పంచ్ జగదీశ్వర్, నాయకులు ఏజాజ్ బాబా, సంగమేశ్వర్, సంతోష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు

- రూ.1.40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు

నవతెలంగాణ- జోగిపేట



అందోలు-జోగిపేట మున్సిపాల్టీ పరిధిలోని 12వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు అన్నారు. వార్డులో రూ.1.40 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మెన్ మల్లయ్యతో కలిసి గురువారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ చొరవతో వార్డు పరిధిలోని రాజరాజేశ్వరీ దేవాలయం నుంచి మేలకుంట వరకు 500 మీటర్ల పొడవునా అండర్ డ్రయినేజీ, సీసీరోడ్డు పనులను టీయూఎఫ్ఐడీసీ కింద రూ.1.40 కోట్లతో చేపడుతున్నట్టు చెప్పారు. రూ.3 లక్షలతో హైమాస్ లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్నా వాటన్నింటిని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. వార్డు ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వసంతకుమారి, కమిషనర్ తిరుపతి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మెన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్.సురేందర్‌గౌడ్, రంగ సురేష్, చందర్, దుర్గేష్, కొ ఆప్షన్ సభ్యుడు అల్లె శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల .ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ లు శరత్‌బాబు, పి.లక్ష్మణ్, నాయకులు పి.సత్యం, మధు, రాజశేఖర్, నందు, కృష్ణ, దశరత్, పాపయ్య, జోగయ్య, అనిల్, శేఖర్, డిజె శీను, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినయ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వార్డులో గ్రామసభ..

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. వార్డులో అర్హులైన వారిని గుర్తించి లిస్టు అధికారులు తయారు చేయడం జరిగిందని, లిస్టులో రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వాడీవేడిగా గ్రామసభలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలని రేజింతల్, మిర్జాపూర్(బి) గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామసభలు వాడీవేడిగా కొనసాగాయి. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం ఏంటని పంచాయతీ సెక్రటరీలు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలామంది ప్రజాపాలన ఆన్లైన్ నమోదు, సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. తాగునీటి, పంట నష్టపరిహారం అర్హులకు ఎందుకు అందలేదని రేజింతల్, మిర్జాపూర్ శశి, వినోద్, విట్టల్, దత్తు, పాండురంగ రెడ్డి తదితరులు ప్రశ్నించారు. అనంతరం సభలో అధికారులు నాలుగు పథకాల అర్హుల జాబితాను చదివి వినిపించారు. అరులైన ప్రతీ ఒక్కరు గ్రామసభలో దరఖాస్తు చేసుకో వాలన్నారు. అదేవిధంగా హుసెల్లి, న్యామతబాద్, మామిడ్గి ప్రజాపాలన గ్రామసభలో నిమ్జ్ భూములకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం రాలేదని రైతుభరోసా జాబితాలో పేర్లు తొలగించడం ఏంటని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను పేర్లు గ్రామస్తులకు చదివి వివరించారు. ఈ సభల్లో మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్, పంచాయతీ అధికారులు తిరుపతి, గాలయ్య స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ జగనాథ్ రెడ్డి, పలువురు నాయ కులు రేజింతల్ శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, షఫీయేద్దీన్, అప్పారావు పాటిల్, సతీష్ పాటిల్, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, తుక్కారెడ్డి, జగనాథ్, సతీష్ తదితరులున్నారు.

మూడోరోజు కొనసాగిన గ్రామసభలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని దేవునూర్, పాలడుగు, నాగులపల్లి, దుద్యాల సాయిపేట గ్రామాల్లో గురువారం మూడోరోజు గ్రామ సభలు జరిగాయి. ప్రత్యేకాధికారులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన గ్రామ కార్యదర్శిల ఆధ్వర్యంలో గ్రామ సభలను జరుగుతున్నాయి. కాగా ఎంపీడీవో సుడిగాలి పర్యటన చేపడుడుతూ పర్యవేక్షిస్తున్నారు. కాగా ప్రజల నుంచి దరఖాస్తులను అధిక మొత్తంలో తీసుకుంటున్నా.. రసీదులు మాత్రం ఇవ్వకపోవడం పట్ల దరఖాస్తుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల స్టంట్‌లో భాగంగానే గ్రామసభలు నిర్వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

అమీన్‌పూర్ : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అమీన్ పూర్ తహసిల్దార్ రాధా అన్నారు. గురువారం నాడు అమీన్ పూర్ మండల పరిధిలోని పటేల్ గూడ లో ఆమె ముఖ్యఅతిథిగా ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండలం స్పెషల్ ఆఫీసర్ పీనేష్, అగ్రికల్చర్ ఏఈఓ రాణి,ఆర్ ఐ శ్రీమన్ రాజు పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, అధికారులు రెవెన్యూ అండ్ మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం మూడో రోజు గ్రామ సభలు జరిగాయి. లబ్దిదారుల పేర్లు చదవి వినిపించారు. అయితే అందులో పేర్లు లేని వారు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ఎంపి కలో అవకతవకలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవ డానికి అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరూ ఆందోళన చెదొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్‌రావు, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నాగలిగిద్ద మండలం దామరగిద్ద గ్రామ పంచాయతీలో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎడిట్ ఆఫీసర్ బలరాం ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివకృష్ణ, ఎంపీడీవో కులకర్ణి మహేశ్వర్, ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ పాటిల్,గుండెరావుపాటిల్,సచిన్,లక్ష్మణ్,గౌతమ్‌తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ : మండలంలోని గంగోజిపెట్, పోసన్నపల్లిలో గురువారం మూడోరోజు ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. తహసీల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈశ్వర్ గౌడ్, గంగోజిపేట గ్రామ అధ్యక్షులు బాల గౌడ్, యువత అధ్యక్షులు శ్రావణ్ కుమార్, రాజా గౌడ్, భాస్కర్, అక్బర్, మన్సూర్ అలీ, గ్రామాధ్యక్షులు ఒన్నంపరం ప్రభాకర్, ఉపాధ్యక్షులు సత్యం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చక్రియల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అర్హుల జాబితాను స్పెషల్ ఆఫీసర్ (ఎంపీవో) శ్రీకాంత్, సెక్రటరీ నర్సిములు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని లబ్దిదారులకి మరొకసారి దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలని అమలుచేస్తున్న దన్నారు. ఈ కార్యక్రమంలో టి.మల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆర్. సత్యనా రాయణ, అంజిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్.పండరి, పెద్ద పండరి, టి.పండరి, భానూరి లక్ష్మణ్, మన్నే నర్సింలు, మాజీ సర్పంచ్ అందోల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.









పాడిసంపదను పెంచేందుకే పశువైద్య శిబిరాలు



నవతెలంగాణ-శివ్వంపేట

పశు సంపదను కాపాడుకొనుటకు, పాడి సంపదను పెంచేందుకోసమే గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు జరుగుతోందని మండల పశువైద్యాధికారి సంధ్యారాణి అన్నారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సహకారంతో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తిమ్మాపూర్ ఉచిత పశువైద్య శిబిరంలో గోపాలమిత్ర సూపర్ వైసర్ మన్నెగల్ల సత్యనారాయణతో పాల్గొని పశువులకు ఉచితంగా నట్టల మందులను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గోపాలమిత్ర ద్వారా గ్రామంలోని 85 గేదెలు, ఆవులకు చూడి పరీక్షలు, 12 గేదెలలో ఉచిత కృత్రిమ గర్భధారణలు, 12 దూడలకు సంబంధించి నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పశు ఆరోగ్యం కోసం గ్రామలలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తాజామాజీ సర్పంచ్, కొడకంచి అనూష , అశోక్ గౌడ్, నర్సిములు, విఎల్ఓ రమాదేవి, గోపాలమిత్ర గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లితో నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గురువారం చిన్న శంకరంపేట మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా చిన్న శంకరంపేట నవతెలంగాణ రిపోర్టర్ మూడ రవీందర్ ఆధ్వర్యంలో నవ తెలంగాణ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాజిరెడ్డి, సత్యనారాయణ, నరేందర్, ప్రభాకర్, మూడ వెంకటేష్, ముసలయచందు, దొంత వెంకటి, కుంట సేకులు, మూడ నాగరాజు, దప్పులవెంకటి, చాకలిపరుశురాం, కుంట బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో గ్రామసభ



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వము నూతనంగా ప్రవేశపెడుతున్న నాలుగు పథకాలను గ్రామ సభలలో చదివి వినిపించామని తహశీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు అర్హులైన పేదలకు అందేలా ఎంపిక చేయాలని అధికారులు సూచించారు. నందిగామ, నిజాంపేట, కల్వకుంట, చల్మెడ, గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, గ్రామ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు మహేందర్, మారుతి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నజీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామంలో చిమ్మనమైన రాజు కుమారుడైన సురేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, మాలవత్ బాబు, రామావత్ నరేందర్, గంగమ్మ అంజయ్య, పడమటి రాజు, అశోక్ రాజ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.


13వ రోజు రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రం నుంచి నస్కల్ గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని గత 13 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ అధికారులు, పాలకులు ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు. ప్రతినిత్యం ఈ రోడ్డు వెంబడి వందల కొద్ది వాహనాలు వెళ్తుంటాయని, బీబీ పేట, దోమకొండ, కామారెడ్డి, లాంటి పట్టణాలకు వెళ్లాలంటే ప్రధాన రహదారి ఇదేనన్నారు. స్కూల్ విద్యార్థులకు ప్రతిరోజు ప్రయాణం చేయాలంటే చాలా కష్టతరమవుతుందన్నారు. అధికారులు పాలకులు వెంటనే స్పందించి రోడ్డు వేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీనివాస్ గౌడ్, శాల రాజు, చాకలి శ్రీనివాస్, దేశెట్టి చంద్రయ్య, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను కమ్మేసిన దట్టమైన పొగమంచు




నవతెలంగాణ-శివ్వంపేట

శీతకాలం ఈదురు గాలులు వీయడమే కాకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత మంచుకురవడం పరిపాటి. కానీ గురువారం ఉదయం సూర్యోదయానికి ముందు దట్టమైన పొగమంచు గ్రామాలను కమ్మేసింది. మండలంలోని అల్లీపూర్, లింగోజీగూడ, పిల్లుట్ల, కొత్తపేట, రత్నాపూర్ గ్రామాలు పూర్తిగా పొగమంచుతో నిండిపోయి, దగ్గరకు వచ్చే సరికి ఒకరికొకరు కనబడకుండా తయారైంది. పొద్దు పొడిచే వరకు కూడ పొగమంచు తగ్గకుండా ఉండడంతో ప్రజల ఇండ్ల నుంచి బయటకు రాని పరిస్థితి ఏర్పడింది. దట్టమైన పొగమంచు కారణంగా పరిశ్రమలకు వెళ్లే కార్మికులు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పొగమంచు వాతావరణంతో ప్రజలు జలుబు, జ్వరం బారిన పడే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ మెదక్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ శుక్రవారం

నవతెలంగాణ-మెదక్



మెదక్ నియోజకవర్గంలోని మెదక్ పట్టణంతో పాటు మెదక్, హవేలిఘనపూర్ మండలాలలో శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ పర్యటించనున్నారు. ఆయా మండలాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తి అయిన పనులకు ఎమ్మెల్యే రోహిత్ ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కోరారు.

వార్డు సభలను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజా పాలనలో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని గురువారం 5,7,12, వార్డులలో నిర్వహించిన వార్డు సభలను ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గ్రామసభ విజయవంతం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండలంలోని ఎస్ కొండాపూర్ గ్రామంలో గురువారం గ్రామసభ విజయవంతం చేశారు. గ్రామ ప్రత్యేకాధికారి డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో మన్నన్ గ్రామసభను పర్యవేక్షించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ వివరాలను వెల్లడించారు. గ్రామ ప్రజలు తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు.ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని అందులో భాగంగానే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇల్లు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. తమ తమ అభిప్రాయాలను యదేచ్ఛగా తెలుపవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఏఈఓ శామ్, మండల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు గ్రామసభలో పాల్గొన్నారు.

అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ

- ఆటపాటల ద్వారా బోధన
- అంగన్వాడి టీచర్ దేవలత

నవతెలంగాణ -వెల్దుర్తి :మండల పరిధి చేరిలా అంగన్వాడి 2కు వచ్చే చిన్నారులకు ఐసిడిఎస్ రామాయంపేట్ ప్రాజెక్టు ద్వారా సరపర చేసిన యూనిఫార్మ్ ను గురువారం అంగన్వాడి టీచర్ దేవలత చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటు అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం యూనిఫామ్స్ ఉండాలని సంకల్పంతో ఈ సంవత్సరం సరఫరా చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రియదర్శిని కరదీపిక వంటి పుస్తకాలు ఆధారంగా పిల్లలకు ఆటపాటలతో పాటు అక్షరాలను వల్లే వేయడం జరుగుతుందన్నారు. ప్రియదర్శిని పుస్తకంలో ఉన్న 9 అంశాలను 43 వారాల్లో ప్రణాళిక రూపొందించి చిన్నారు లకు నేర్పడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మ శ్రీజ పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



మేమూ పేదోళ్లమే సారూ.. మాకు లేదా ఆత్మీయ భరోసా..

- మున్సిపాలిటీలోని నిరుపేదలకు వర్తించని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- ముఖ్యమంత్రి ఎన్నికల హామీకి తూట్లు

నవతెలంగాణ-రామాయంపేట

భూమిలేని నిరుపేదలందరికీ ప్రతి నెల భరోసా కల్పిస్తామని, ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలలో నివసించే గుంట భూమి కూడా లేని నిరుపేద కూలీలకు మొండి చేయి చూపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి, ఉపాధి హామీ పథకానికి లింకు పెట్టడంతో, ఈ పథకం, రామాయంపేట వంటి మున్సిపాలిటీ, పట్టణ ప్రాంతాల నిరుపేదలకు అందకుండా పోయింది. రామాయంపేట మున్సిపాలిటీగా మారడంతో, ఇప్పటికే ఉపాధి హామీ పనులు నిలిచిపోవడం, కొత్త పథకాలు వర్తించకపోవడంతో గుంట భూమి కూడా లేని కుటుంబాలు బతుకుబండిని నెట్టుకురావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఈ పథకం రైతు కూలీలకు భరోసాగా ఉండే విధంగా రూపొందించబడింది. అయితే, మున్సిపాలిటీ పరిధిలో ఈ పథకం వర్తించదని తెలిసిన తర్వాత పేద ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. మున్సిపాలిటీగా మారిన రామాయంపేట ప్రాంతంలో ఇప్పటికే ఉపాధి హామీ పథకం పూర్తిగా అమలులో లేకపోవడం వలన స్థానికులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

ఉపాధి హామీ లేదు- ఆత్మీయ భరోసా లేదు

రామాయంపేట ప్రజలలో చాలామంది చిన్న చిన్న ఉపాధి పనుల మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి ప్రభుత్వ పథకాలు ఆశ్రయంగా ఉంటాయి. కానీ మున్సిపాలిటీగా ఏర్పడడంతో ఉపాధి హామీ పనులు నిలిపివేయడంతో ఉపాధికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి ముఖ్యమైన పథకాలు తమకు వర్తించవని తెలిసిన తర్వాత తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూములు లేవు, ఉపాధి లేక, ప్రభుత్వ పథకాలు వర్తించక, మా పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుంది?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


ఉపాధి హామీ పనుల కొరత

గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత ఇక్కడి పరిస్థితి మారింది. ఉపాధి హామీ పనులు నిలిపివేయడంతో, పేదలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయం చేయడానికి ఎకరా భూమి కూడా లేని వారు, రోజు వారీ ఉపాధిపై ఆధారపడుతున్నారు. ఉపాధి హామీ పథకం లేకపోతే, ఆత్మీయ భరోసా కు మమ్మల్ని ఎందుకు మినహాయించిందో చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గుంట భూమి కూడా లేదు

ఆత్మీయ భరోసా రాదంటున్నరు

దాగి సిద్ధ రాములు




నాకు ఒక్క గుంట భూమి కూడా లేదు అని రామాయపేటకు చెందిన దాకి సిద్ధ రాములు ఆవేదన వ్యక్తం చేశారు. పథకానికి దరఖాస్తు చేసుకుందామని ఆశతో ప్రజాపాలన కార్యక్రమానికి వెళ్తే అక్కడ, పట్టణ ప్రాంతాల్లో ఈ పథకం వర్తించదు అంటున్నారన్నారు. నేను కూలి పనులు చేసుకుని బ్రతుకుతున్నానని, అదే భరోసా పథకం వర్తిస్తే, కొంత ఆసరాగా ఉండేదని ఆశాభావం వ్యక్తం చేసాడు.

కూలి పనులు చేసుకుంటున్న

ఆత్మీయ భరోసా ఇవ్వండి సారు..

కూలి ఉమేష్




కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నానని, ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని పట్టణానికి చెందిన కొజ్జపురం ఉమేష్ కోరారు. మున్సిపాలిటీల పరిధిలో ఈ పథకం ఇవ్వకపోవడం తగదని తెలిపారు.

ఉపాధి హామీ, ఆత్మీయ భరోసా పునరుద్ధరించాలి

మున్సిపాలిటీల్లో నివసించే నిరుపేదలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే మున్సిపాలిటీలో ఉపాధి హామీ పనులు పునరుద్ధరించడమే కాకుండా కొత్తగా ఉపాధి అవకాశాలను సృష్టించాలని డిమాండ్ చేస్తున్నారు. పథకాల మినహాయింపు కారణంగా పేదలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించడంలో ముందుకు రావాలని ప్రజలు ఆశిస్తున్నారు..

25న కేవల్ కిషన్ సమాధి నుంచి అమరవీరుల జ్యోతి యాత్ర ప్రారంభం

- సీపీఎం రాష్ట్ర మహాసభల విజయవంతం చేయాలి



నవతెలంగాణ-చేగుంట : సీపీఎం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా కేవల్ కిషన్ అమరవీరుల జ్యోతి ప్రదర్శన 25న పొలంపల్లీ కేవల్ కిషన్ సమాధి నుంచి ప్రారంభిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం పేర్కొన్నారు. గురువారం పార్టీ మరో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.బాలమణితో కలిసి చేగుంటలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.మల్లేశం మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా 25న భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా ప్రసంగిస్తారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ దాడిలో అమరులైన వీర బైరంపల్లి, కేవల్ కిషన్ సమాధి నుంచి మరో అమర వీరుల జ్యోతులు బయలుదేరుతాయన్నారు. పోల్లంపల్లి నుండి 25న ఉదయం 9 గంటలకు బయలుదేరే యాత్రకు మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం నాయకత్వం వహిస్తారన్నారు. ఈ యాత్ర మెదక్ మీదుగా వయా జోగిపేట నుంచి సంగారెడ్డి చేరుకుంటుందన్నారు.అక్కడ బహిరంగ సభలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులుకు అందేస్తామన్నారు. 26 నుంచి 28 వరకు జరిగే ప్రతినిధుల సభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చ జరిపి భవిష్యత్తు పోరాట కార్యాచరణ నిర్ణయిస్తామన్నారు. గతంలో తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు, కేవల్ కిషన్ లాంటి పోరాట అమర వీరుల సాక్షిగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మెదక్ జిల్లాలో భూమి కోసం, భుక్తి కోసం, అంటరాని తనానికి వ్యతిరేకంగా కేవల్ కిషన్ అనేక పోరాటాలు నడిపారన్నారు. కేవల్ కిషన్ పోరాటాల ద్వారా కమ్యూనిస్టుపార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేని భూస్వాములు ఆయన్ను రోడ్డు ప్రమాదం పేరుతో హత్య చేశారన్నారు. కేవల్ కిషన్ వారసత్వాన్ని మెదక్ జిల్లాలో కొనసాగించే ప్రయత్నం సీపీఎం మెదక్ జిల్లా కమిటీ చేస్తుందన్నారు. కావున 25న జరిగే అమరవీరుల జ్యోతి యాత్రకు సహకరించాలని ఏ.మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట సీపీఎం నాయకులు లక్ష్మీ నరసయ్యలు పాల్గొన్నారు.

గ్రామసభను బహిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు

- గోమారం సభలో అధికారుల తీరుపై గ్రామస్తుల మండిపాటు
- సభను వదిలి వెళ్ళిపోయిన మండల అధికారులు



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామంలో అధికారులు సరిగా పనిచేయడం లేదని కరెంట్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని, అనర్హులకు ప్రభుత్వ ఫలాలు అందించేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు గ్రామసభను బహిష్కరించిన ఘటన మండలంలోని గోమారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ నాగేశ్వర్ అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి ప్రతాప్ సింగ్ గురువారం ప్రజాపాలన గ్రామసభను నిర్వహిస్తుండగా ఎఈఓ వెన్నెల రైతుభరోసా కోసం రిజెక్ట్ చేసే భూముల వివరాలు చదువుతుండగా జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ సర్పంచ్ పల్లె నర్సిములు వ్యవసాయ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఎఈఓ విధులకు, రైతువేదిక వద్దకు రావడం లేదని మండిపడ్డారు. కరెంట్ లైన్ మెన్ తనకింద మరో నలుగురు నౌకర్లను పెట్టుకుని తాను విధులకు రాకుండా గ్రామస్తులను ఇబ్బందులు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ తరుపున గ్రామసభను బహిష్కరస్తున్నామని ఒక్కసారిగా లేవడంతో గందరగోళం జరిగినది.

సభ నుంచి వెళ్ళిపోయిన అధికారులు

దగ్గరగా ఉండి సభ నడిపించాల్సిన ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ నాయకులు గ్రామసభను బహిష్కరిస్తున్నామని చెప్పిన తడువే లేదు గ్రామసభ నుంచి వెళ్లిపోవడం పట్ల గ్రామస్తులు మండిపడ్డారు. ఇరు పార్టీల నాయకులను సముదాయించి గ్రామసభను పూర్తిచేసి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాల్సిన అధికారులు కూడ గ్రామసభను బహిష్కరించినంత పనిచేశారని గ్రామస్తులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తప్పిదాలు, అక్రమాలు బయటపడతాయనే ఇక్కడి నుంచి వెళ్లిపోయారని మహిళలు మండిపడ్డారు.

హామీలు అమలు జరిగే వరకు పోరాడతాం

- జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ చంద్రాగౌడ్



నవతెలంగాణ-శివ్వంపేట

ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన వాగ్దానాలు, హామీలు అమలు చేసే వరకు పోరాడుతామని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ చంద్రాగౌడ్ అన్నారు. గురువారం గోమారంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికలలో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలు, 420 హామీలను ప్రజలకిచ్చి, గద్దెనెక్కిన తర్వాత సర్వేల పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఉపాధిహామీ పేరు చెప్పి భూమి లేని నిరుపేదలకు అన్యాయం చేస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అమమ్యగోచరంగా తయారైందని, ప్రతి పథకానికి కోతలు పెట్టడానికే, అనర్హులకే సంక్షేమ ఫలాలు అందించడానికే కుట్రలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ హన్మంతరెడ్డి, వడ్ల బిక్షపతి, జిన్నారం మహిపాల్ రెడ్డి, కుంట లక్ష్మణ్, నగేష్, కాముని నవీన్, రాకేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, దేవేందర్, ముత్యంరెడ్డి, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు

- నిరుపేదలకు అన్యాయం
- తమ గ్రామంలో తిరిగి సర్వే నిర్వహించాలి
- నిజమైన అర్హులకు ఇండ్లు సంక్షేమ పథకాలను అందించాలి
- నేచర్ ఐకాన్ ఆద్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ఆందోళన
- నిరుపేదలకు న్యాయం చేయాలంటూ కార్యదర్శికి వినతి



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ఉన్నోళ్లకే వచ్చాయని సంక్షేమ పథకాల పంపిణీలో నిరుపేదలకు అన్యాయం జరిగిందని గ్రామంలో రెండు మూడు ఇండ్లు ఉన్నోళ్లకు ఇందిర్మ ఇండ్లు, సంక్షమ పథకాలు వచ్చాయని తిరిగి రీ సర్వే చేయించి నిజమైన నిరుపేదలైన అర్హులకు ఇండ్లు సంక్షేమ పథకాలను అందించి న్యాయం చేయాలని నేచర్ ఐ కాన్ యూత్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్థులతో కలిసి గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేపట్టి కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సంఘటన మండలంలోని కూచారం గ్రామంలో గురువారం ఉదయం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించాలనే లక్ష్యంతో 21 నుంచి మూడు రోజుల పాటు గ్రామసభలను నిర్వహించి లబ్దిదారులను గుర్తించే ప్రక్రియను చేపట్టింది. దాంతో బుధవారం కూచారం గ్రామంలో నిర్వహించిన సభలో అర్హుల పేర్లను చదివి వినిపించడంతో అందులో చాలా వరకు ఉన్నోళ్లే ఉన్నారు. దాంతో సభలోనే ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం గ్రామ ప్రజలు మహిళా సంఘాలతో కలిసి గ్రామపంచాయతీ ముందు ఆందోళణ చేపట్టారు. ఒక సమయంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని కూడా కార్యాలయంలోకి పోకుండా అడ్డుకుని కార్యాలయానికి తాళం తీయనీయలేదు. వెంటనే గ్రామంలో తిరగి రీసర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిజమైన నిరుపేదలకు సంక్షమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు అందించాలని డిమాండ్ చేస్తూ కార్యదర్శి శ్రీనివాస్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేచర్ ఐకాన్ యూత్ అధ్యక్షులు నాయిని నందుగౌడ్తో పాటు యూత్ సభ్యులు, మహిళా సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలువురు నిజమైన అర్హులైన నిరుపేదలు స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు తమకు ఇండ్లు, సంక్షమ పథకాలను ఇచ్చి న్యాయం చేయాలంటూ దరఖాస్తులను అందజేశారు.

మూడో రోజు సాఫీగా గ్రామ సభలు

- పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలి
- అర్హులందరికి సంక్షేమ పథకాలు ఇస్తాం
- మండల స్పెషల్ ఆఫీసర్ నర్సింలు



నవతెలంగా-మనోహరాబాద్

గ్రామ సభలో చదివి వినిపించిన లబ్దిదారుల పేర్లలో పేర్లు రాని వారు ఇంకా ఎవరైన అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని వారికి తిరగి అందజేస్తామని నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తున్నట్టు మండల స్పెషల్ ఆఫీసర్ నర్సింలు పేర్కొనారు. మూడో రోజు మండలంలో రెండు గ్రామాలలోనే గ్రామాలు పాలాట, చెట్ల గౌరారంలలో సభలను నిర్వహించారు. పాలాటలో జరిగిన గ్రామ సభలో మండల తహశీల్దార్ చంద్రశేఖర్రెడ్డి కలిసి ఆయన గ్రామసభలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభలు మండలంలో మూడో రోజు చిన్న చిన్న సంఘటనలు మినహ గ్రామసభలు సాఫీగా సాగాయి. ఈ సందర్భంగా గ్రామ సభలో లబ్దిదారుల పేర్లను చదివి వినిపించారు. అనంతరం లీస్టులో వచ్చిన పేర్లపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా ఇంకా ఎవరికైనా అర్హులై ఉండి రాని వారు తిరిగి గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కొందరి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మినర్సింలు, ఆర్ఐ దీక్షిత్, ఏఈవో నరెందర్గౌడ్, నాయకులు పల్లపు రమేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ యాదగిరి, రాములతో పాటు అధిక సంఖ్యలో నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడీలు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- డిడబ్ల్యుఓ హైమావతి

నవతెలంగాణ- మెదక్ : జిల్లాలోని ఐసిడిఎస్ శాఖలోని సూపర్వైజర్లు సిడిపిఓలు అంగన్వాడీలు పరిధిలలో విధులు నిర్వర్తించే టీచర్లు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐసిడి ఎస్డి డబ్ల్యూ ఓ హైమావతి తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డిడబ్ల్యుఓ హైమావతి మాట్లాడుతూ పోషణ్ ట్రాకర్, భూషణ్ అభియాన్ యాప్‌లలో లబ్ధిదారుల తేడాలు ఉండకూడదన్నారు. రిజిస్టర్ ఎంట్రీ చేయడంతో పాటు గ్రోత్ మానిటరింగ్, గృహాల సందర్శన ప్రతిరోజు ప్రీస్కూల్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడిలో ఉన్న స్టాక్ వివరాలను విచారణ జరిపి ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని సూచించారు. అంగన్వాడి పాఠశాలల్లో గుడ్లు, మురుకులు పాలు చిన్నారులకు అందించాలని, తేడా రావద్దని స్టాక్ లో వ్యత్యాసాలు రావద్దని తెలిపారు. ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు చేర్చాలని నిత్యం సమీక్ష చేయాలని ఆమె సూపర్వైజర్లు, సిడిపిఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి సిడిపివోలు స్వరూప సిబ్బందితదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని అంగన్వాడి పాఠశాలల్లో ఎక్స్పైరి అయిన వాటిని గుర్తించాలన్నారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని టిడిపి వాళ్ళు సూపర్వైజర్లు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలను సద్వినియోగం చేసుకోవాలి

- రెండవ వార్డ్ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని రెండవ వార్డ్ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ అన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని రెండవ వార్డ్ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ అధ్యక్షతన పట్టణంలోని రైతు వేదికలో పట్టణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండో వార్డు కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం 72 దరఖాస్తులు వచ్చాయని, రేషన్ కార్డులలో పేర్లు చేర్చుటకు 34 దరఖాస్తులు, పేర్లు చేర్చుకోవడం కోసం 8 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇండ్ల కోసం 94 దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, కాలనీవాసులు ఉన్నారు.



ఉన్నత పాఠశాలలో మౌళిక వసతులను కల్పించేందుకు కృషి

- మాజీ ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-మనోహరాబాద్

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూర్తి మౌళిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు మాజీ ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా పాఠశాలలో బాలుర విద్యార్థులకు టాయిలెట్లు లేక ఇబ్బందులకు గురౌతున్నట్టు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దాంతో వెంటనే బాలురలకు టాయిలెట్లను నిర్మించేందుకు ఐటీసి సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ఏర్పాటు చేయించనున్నట్టు తెలిపారు. అలాగే 25న జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేయాలని అదేవిధంగా 26న గణతంత్ర దినోత్సవాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు కృపాకర్‌రెడ్డి, నాయకులు యాదగిరిగౌడ్, పాగల అజయ్, సీహెచ్ భాస్కర్, నితిన్‌రెడ్డి, అనిల్, మని, చిన్న, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సిద్దిపేట

4

శుక్రవారం | 24 జనవరి 2025 | www.navatelangana.com

సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

- నిరాశ చెందొద్దు.. అర్హులందరికీ అందిస్తాం

నవతెలంగాణ-దుబ్బాక



సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని కాంగ్రెస్ దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. ప్రజలు నిరాశ చెందవద్దని, తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లిలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ నరేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన గ్రామసభలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అర్హుల జాబితాలో రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేష్, ఏఈఓ అనూష, టీఏ తిరుపతిరెడ్డి,హెచ్ఎం రాజేశ్వరప్రసాద్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆశా వర్కర్ కవిత,పలువురు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

- అవగాహన కేరళ హై స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



వాహన దారులు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని హుస్నాబాద్ పట్టణంలోని కేరళ హై స్కూల్ విద్యార్థులచే పాఠశాల యాజమాన్యం అణబెరి చౌరస్తాలో వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డుపైన ప్రయాణం చేసే ప్రయాణికులకు హెల్మెట్ పెట్టుకున్న వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. హెల్మెట్ పెట్టుకొని వారికి పుష్పగుచ్ఛమిచ్చి హెల్మెట్ లేకపోవడం ద్వారా ప్రమాదం, జరిగే అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ సెక్రటరీ ,కరస్పాండెంట్ అల్లి శైలేందర్ ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి


- 25న భారీ బహిరంగ సభ అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలి
- పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు జరుగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 25న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. కార్మికులు, కర్షకులు, విద్యార్థులు యువకులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. గురువారం పార్టీ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకిక విలువలు ఉండాలంటూ దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. రాబోయే కాలంలో రాజ్యాంగ రక్షణకై మత తత్వ శక్తులకు వ్యతిరేకంగా ఫెడరల్ వ్యవస్థను కాపాడుకునేందుకు రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు సీపీఐ(ఎం) ఈ మహాసభల్లో కర్తవ్యాలు తీసుకుంటుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై లోతైన చర్చ చేసి భవిష్యత్ కార్యక్రమం నిర్ణయిస్తామన్నారు. అందుకు జరుగుతున్న ఈ మహాసభల ను కార్మిక వర్గం రైతులు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. 25వ తేదీన జరిగే బహిరంగ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, బివి రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభ ద్రంతో పాటుగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాము లు ముఖ్య వక్తలుగా ఉంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు.

- మహాసభలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరణ
- సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బండకింది అరుణ్




నవతెలంగాణ-చేర్యాల

సంగారెడ్డిలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కోరారు. మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో గురువారం మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ మహాసభల సందర్భంగా 25న భారీ బహిరంగ సభ పీఎన్ఆర్ గార్డెన్‌లో జరుగుతుందని, ఈ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బివి రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు నాగయ్య, వీరయ్య, సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, చుక్క రాములు హాజరౌతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి పార్లమెంటు వరకు ప్రజల పక్షాన నిలబడి ప్రజా గొంతుకగా అనేక పోరాటాలు నడుపుతున్న పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రైతులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, మైనార్టీలు, దళిత గిరిజనులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృత్తిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా తమ పార్టీ పోరాడుతుందన్నారు. అనునిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేయనున్నారని, మొదటిరోజు భారీ బహిరంగ సభను నిర్వహించబడు తుందని, ఈ బహిరంగ సభకు వేలాదిమంది హాజరై జయ ప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి మర్యాల సత్తయ్య, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్,రాజు, శంకరయ్య, బాలయ్య,తరుణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ తరహాలో.. విద్యార్థులకు అపార్ తప్పనిసరి

- మండల విద్యాశాఖ అధికారి కృష్ణా..

నవతెలంగాణ-గజ్వేల్



నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెడుతోందని గజ్వేల్ మండల విద్యాధికారి కృష్ణ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో విద్యార్థులకు ఓ ప్రత్యేక గుర్తింపు కార్డును తెచ్చేందుకు తాజాగా అందరికీ ఆధార్ తరహాలో ఓ కార్డు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పాఠశాలలో జరిగిన సమావేశంలో మండల విద్యా శాఖ అధికారి కృష్ణా ప్రధానోపాధ్యాయుల గజిటెడ్ జిల్లా సంఘ అధ్యక్షుడు కరిమోద్దీన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాదయులు , ప్రయివేటు పాఠశాలలు టీచర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'అపార్' (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమి అకౌంట్ రిజిస్ట్రీ) గురించి వివరించారు. విద్యార్థులు సాధించిన విజయాలు, మార్కుల వివరాలు, మెమోలు, ఉపకార వేతనాలు, నైపుణ్యాలను సంక్షిప్తంగా నమోదు చేస్తారని వారు తెలిపారు. ఇందుకు కార్డు జారీ చేసే ముందు విద్యార్థుల తల్లిదండ్రుల సమ్మతిని తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ దీన్ని తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అపార్ ట్రైనింగ్ ఆఫీసర్లు రాజేందర్, వినోద్, మరియు ఆయా పాటశాలల ప్రధానోపాదయులు, టీచర్లు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

- ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి.

నవతెలంగాణ- గజ్వేల్



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో కబడ్డీ పోటీలకు కావలసిన క్రీడాకారులను ఎంపిక చేశారు. నెహ్రూ యువకేంద్ర సహకారంతో సిద్దిపేట డిస్ట్రిక్ట్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు సిద్దిపేట జిల్లా స్థాయి సీనియర్ మెన్ విభాగం బాలుర బాలికల సెలక్షన్స్‌ను ప్రారంభించారు.ముందుగా నేతాజీ శుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, ప్రో కబడ్డీ ప్లేయర్ గంగాధర్ మల్లేశం కౌన్సిలర్ శ్యామలమల్లేశం నాగరాజు గౌడ్ కబడ్డీ శిక్షకులు కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగి వాసు దేవ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- గజ్వేల్



సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సం ఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా దేవసాని వాసుదేవ్‌ని సన్మానించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి అధ్యక్షులు రాజారాం, పద్మశాలి మాజీ అధ్యక్షులు గాడి పల్లి శ్రీనివాస్, తలకొక్కుల దుర్గ ప్రసాద్, స్వర్గం రాజేశం, బొల్లిబత్తుల దేవదాస్, తుమ్మ శ్రీనివాస్, గాడి పల్లి విజయ్ కుమార్, సూరం లింగం, వలందాసు సత్యనారాయణ,గాడి పల్లి బలరాం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, గుండు మల్లేశం కుల పెద్దలు పాల్గొన్నారు.


పథకాలన్నీ బూటకమే

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



.కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలన్నీ బూటకంగా మారాయని పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొత్త పథకాలను తీసుకువచ్చి అనర్హులను లిస్టులో చేర్చి ప్రజల మధ్యల తగాదాలను సృష్టిస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో అర్హులకు పథకాలు అందకుండా అనర్హులు లిస్టులో ఉండటం వలన గ్రామాలలో గొడవలకు దారి తీసే అవకాశం ఉందన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తి వివరణ ఇవ్వాలని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన



నవతెలంగాణ-నంగునూరు : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం మండలంలోని రాజగోపాల పేట ఎస్సై అసీఫ్ సిబ్బందితో కలిసి నర్మెట గ్రామంలో అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు, యువకులు, గ్రామ ప్రజలు వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు, హెల్మెట్ వాడకం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

నవతెలంగాణ-గజ్వేల్



పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. గ్రామ సభలో భాగంగా గురువారం మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాతో పాటు సంక్షేమ పథకాలు వార్డులో ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు మేలు జరిగితే బాగుంటుందన్నారు. దరఖాస్తులు తీసుకొని అమలు చేయకపోతే ప్రజలకు మేలు జరగదన్నారు. ఇప్పటికి అనేకసార్లు దరఖాస్తులు తీసుకున్నారని వాటిని అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పరాక్రమ దివస్


నవతెలంగాణ-గజ్వేల్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ ఎన్సిసి ఆధ్వర్యంలో "భారతీయ పరాక్రమ దివస్ " నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా నికత్ అంజూమ్ నేతాజీ చిత్రానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అతివాద పద్ధతి లోనే ఆంగ్లేయులను భారతదేశం నుంచి పారద్రోలి దేశానికి స్వాతంత్రం సాధించవచ్చని బలంగా నమ్మి అందుకోసం ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్య వ్యవస్థను స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ మహేందర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు ఎన్సిసి కాడేట్స్ పాల్గొన్నారు.



భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకోండి

- లయన్ జిఆర్ సూర్య రాజ్

నవతెలంగాణ-మర్కుక్



విద్యార్థి దశలోనే బంగారు జీవితానికి బాటలు వేసుకోవాలని, భవిష్యత్తు అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని లయన్ జిఆర్ సూర్యరాజ్ అన్నారు. గురువారం దాత సూర్యరాజ్ మర్కుక్ జెడ్పీహెచ్ఎస్‌లో కీ.శే.లయన్ నిర్మల స్మారక లయన్ జి.ఆర్ సూర్యరాజ్ (పీ.ఎం.జే.ఎఫ్) అజరామర కళా వేదికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, యువ నాయకులు బబ్బూరి సతీష్ గౌడ్, సమ్మిళిత విద్య కో అర్డినేటర్ రంగానాథ్, అకడమిక్ మానిటర్ ఆఫీసర్ బేతి భాస్కర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు సామాజిక చైతన్యంతో చదవాలని, దృఢ సంకల్పం ఆత్మవిశ్వాసం, పట్టుదలతో విద్యార్థిలోకం విజయ తీరాలకు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజీడబ్ల్యూఐడీసీ ఏఈ రాజేష్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరితా దేవి, పీఆర్టీయూ మర్కుక్ మండలాధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు అమర్ నాథ్,వెంకటేశ్వర గౌడ్, వందన, పద్మారెడ్డి, లావణ్య, రమణరావు, నాగేశ్వరరావు, సిద్దయ్య, బుచ్చయ్య, ప్రసాద్, గణేష్, కృష్ణ, రమేష్, మాదవి, పౌజియా, భూజాత, కవిత, పీఈటీ స్వామి, రజీత, విద్యార్థులు, తదితరులున్నారు

ప్రజలు తరిమి కొడతారని సభలకు వెళ్లడం లేదు

- బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జ్ ఒంటెరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజలు తరిమికొడతారని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామ సభలకు వెళ్లడం లేదని బీ ఆర్ ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి, మంత్రులు ఎందుకు పాల్గొనడం లేదని ఆయన ప్రశ్నించారు. గడిచిన ఏడాది పాలన ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతుందని భావించిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు గ్రామ సభలకు వెళ్లడం లేదన్నారు. గ్రామ సభలకు వెళితే తరిమికొట్టే ప్రమాదం ఉందని, నిలదీసే అవకాశం ఉందని భావించిన అధికార పార్టీ నాయకులు అటువైపు వెళ్లడం లేదన్నారు. ఇటీవల జరిపిన సర్వేలో ఇల్లు, రేషన్ కార్డు, భూమిలేని నిరుపేదలు సర్వే అధికారులకు చెప్పుకున్నప్పటికీ తిరిగి గ్రామ సభలు పెట్టి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిగా రెండు మూడుసార్లు రేషన్ కార్డులకు ఇందిరమ్మ ఇండ్లకు పేదలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటిని పరిశీలించి న్యాయం చేయకుండా గ్రామ సభలు పెట్టి మళ్ళీ దరఖాస్తుల కోరడమేంటని ఆయన ప్రశ్నించారు. ఇది దరఖాస్తుల ప్రభుత్వంగా మారిందని ఆయన విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ జెడ్పిటిసి మల్లేశం, నాయకులు బెండ మధు, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు రజిత, శ్యామల, లక్ష్మీ కిషన్ రెడ్డి, మరికంటి కనకయ్య, బొగ్గుల చందు, విద్యా రాణి శ్రీధర్, ఉప్పల మెట్టయ్య మల్లేష్ యాదవ్, నవాజ్ మీరా, జాఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రసభసగా మారిన గ్రామసభలు

- నిరుపేదలకు సక్రమంగా అమలు కానీ పథకాలు

నవతెలంగాణ-మిరుదొడ్డి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభలు రసభాసగా మారుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పై చర్చిస్తున్న సమయంలో గ్రామస్తులు సంక్షేమ పథకాలపై అధికారులను గ్రామ సభలో నిలదీస్తున్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం , అల్వాల గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో రుణమాఫీ కానీ రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. రెండు లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా అందాల్సిన విద్యుత్ సబ్సిడీ, గ్యాస్‌పై సబ్సిడీ డబ్బులు రావడం లేదా గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో ఏవైనా సమస్యలు తలెత్తిన పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో గణేష్ రెడ్డి జోక్యం చేసుకొని అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిం చడం జరుగుతుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డు ఎలా లబ్దిదారుల వివరాలు గ్రామ స్తులకు చదివి వినిపించారు. అర్హులైన వారి పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజ్ కుమార్, ఏఈఓ రేఖ, పంచాయతీ కార్యదర్శి తులసి పలువురు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఫ్లెక్సీ వార్

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం నర్మెట గ్రామంలో బీఆర్ఎస్, బీజేపి వర్సెస్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఫ్లెక్సీ వార్ జరిగింది. ప్రజాపాలన గ్రామ సభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల ఫోటోలు ఎందుకు వేయలేదని పార్టీ నాయకులు గొడవకు దిగగా రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్, పోలీస్ బృందంతో కలుగజేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన ప్రజాపాలన గ్రామ సభలను అధికారులు చేపడుతున్నారు. నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందజేసేందుకు కాంగ్రెస్ గవర్నమెంట్ గతంలో సర్వేలు చేపట్టి, అర్హులను గుర్తించి జాబితా తయారు చేయాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశించగా అధికారులు అనర్హులతో కూడిన లీస్ట్‌ను తయారు చేయడంతో అర్హులైన లబ్ధిదారులు ప్రజాపాలన గ్రామ సభలలో అధికారులను అర్హులైన లబ్ధిదారులు నిలదీస్తున్నారు. గురువారం నంగునూరు మండలం నర్మెట, అప్పలాయచెరువు, అక్కెనపల్లి, కొండంరాజ్ పల్లి, నాగరాజుపల్లి, దర్గపల్లి, జేపీ తాండ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలను చేపట్టారు.రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల లీస్ట్ లో పేర్లు రాలేదని ఆయా గ్రామాలలో అధికారులపై గ్రామస్తులు. విరుచుకుపడ్డారు. కాగా అర్హత ఉన్నప్పటికీ లీస్ట్‌లో పేర్లు రాకుంటే వారి దగ్గర నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

మానవత దృక్పథంతో రక్తదానం


నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్‌లో ఉన్న పీవీ నరసింహారావు మెమోరియబుల్ చారిటబుల్ ట్రస్ట్‌కు ములుగు గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ తాడెం నరేష్ అతని ఓ పాజిటివ్ గ్రూప్ గల రక్తం అందజేశారు. క్షీరసాగర్ గ్రామానికి చెందిన మహిళ కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కు అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ రక్తం గ్రూప్ అవసరం ఉన్నందున వారికి ఓ పాజిటివ్ గ్రూప్ రక్తం గురువారం రక్తదానం చేయడం జరిగింది. పేషెంట్ సంబంధిత కుటుంబ సభ్యులు నరేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గజ్వేల్ నవ తెలంగాణ బృందం ఆయనను అభినందించింది.

రాష్ట్రంలో బడ్జెట్ పాఠశాలల కొత్త సంఘం ఏర్పాటు

- కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల పేరిట శుక్రవారం ఉదయం 11 గంటలకు మరో కొత్త సంఘం ఆవిర్భావం కానుందని కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని తుర్కయంజాల్ శుభం కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు 25 జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరై, మరో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఏఐసిసి కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావం తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, తల్లిదండ్రులకు అందుబాటులో ఫీజులను ఉంచడానికి, బడ్జెట్ పాఠశాల సంఘం హామీ ఇస్తుందని తెలిపారు. అలాగే బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులను కంకణ బద్ధులను చేసి, తెలంగాణ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావానికి ప్రతి జిల్లాలోని పాఠశాల వ్యవస్థాపకులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సత్యం, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, హనుమంత రెడ్డి, వెంకటేష్, సాగర్ పాల్గొన్నారు.

యువత దేశ సమగ్రత కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-మర్కుక్



యువత దేశ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేయాలని మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు నేతాజి సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా, గణేష్ పల్లి మాజీ సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు అధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతదేశ చరిత్రలో జయంతి తప్ప వర్ధంతి లేని మహావీరుడు గొప్ప స్వాతంత్ర సమరయోధుడు ఆయనన్నారు., యువతకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప మహనేత, శౌర్యం, ధైర్యం, సంఘటనా కుశలతతో, త్యాగం, బలిదానాలే అత్యుత్తమ ఆదర్శాలను ప్రపంచం ముందు ఉంచిన మహానాయకుడు నేతాజీ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి గోలి నరేందర్, అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, తిగుల్ మాజీ సర్పంచ్ కప్పర బానుప్రసాద్, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా, నాయకులు నర్సింలు, భీమ్ రాజు, అర్.నాగరాజు, యాదగిరి, స్వామి, గోవర్ధన్ రెడ్డి, కనకయ్య, యూత్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

ఒక కేజీ బరువుతో పుట్టిన నవజాత శిశువుకి అత్యాధునిక చికిత్స

- ఏడు నెలలకే డెలివరీ


నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట పట్టణానికి చెందిన హరిప్రియకు ఏడు నెలలకే డెలివరీ అయి కేజీ బరువుతో పుట్టిన బేబీకి చికిత్స ద్వారా నార్మల్ స్థితికి తీసుకువచ్చినట్లు సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పీడియాట్రిషన్ వైద్య బృందం తెలిపారు. గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణానికి చెందిన హరిప్రియ, రామకృష్ణ దంపతులకు పుట్టిన బేబీకి హైదరాబాద్ నీలోఫర్‌లో చికిత్స అందించిన తర్వాత కొన్ని ఇబ్బందుల వలన వారు అక్కడి నుండి సురభికి తీసుకురావడంతో ఇక్కడ వైద్య బృందం చేరదీసి కంగారు మదర్ కేర్ సెంటర్‌లో బేబీకి అత్యాధునిక చికిత్స ద్వారా నార్మల్ స్థితికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం బేబీ బరువు 1.5 కేజి ఉన్నట్లు వైద్య బృందం తెలిపారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించగా నార్మల్గానే ఉన్నాయని తెలిపారు. అనంతరం బేబీ తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో రోజుకు రూ. 20 వేల చొప్పున అడిగారని కానీ సురభిలో కేవలం రూ.10 వేలతో పూర్తిస్థాయిలో ట్రీట్మెంట్ జరిగిందని తెలిపారు. నాణ్యమైన చికిత్స అందించి బేబీని ఆరోగ్యంగా ఉంచడానికి కృషి చేసిన సురభి వైద్య బృందానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సురభి ఆసుపత్రిలో అత్యధిక వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుకి అందిస్తున్నామని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందం తెలిపారు. సమావేశంలో మెడికల్ డైరెక్టర్ రాం ప్రసాద్,మెడికల్ సుపరిండెంట్ దినేష్, కరుణాకర్, పీడియాట్రిషన్ హెచ్ ఓ డి డాక్టర్ శివరామ చారి, డా.సందీప్, పీఆర్ఓ పరుశరాములు, మేనేజ్మెంట్ సురభి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ పోరాటం నేటి యువతకు ఆదర్శం

నవతెలంగాణ-నంగునూరు



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడె అశోక్, నవీన్, నాగుల గోపి, శ్రీధర్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు చేయుతనిస్తే వారు ముందుకు సాగేందుకు తోడ్పడుతుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలంలోని దాతర్ పల్లి గ్రామ వాస్తవ్యులు కొత్తపల్లి ప్రభాకర్ ఉపాధ్యాయుడు జెడ్పిహెచ్ఎస్ తిమ్మాపూర్ 30 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,నాయకులు మల్లికార్జున్, సతయ్య, విద్యార్థులు, పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చేతిపంపును సరిచేయండి

- చిన్నారులకు తప్పని నీటి సమస్య
- సరిచేయాలంటూ తల్లిదండ్రుల వేడుకోలు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ 2లో ఉన్న చేతిపంప్ పాడైపోవడంతో పనిచేయకుండా పోయింది. దీంతో అంగన్‌వాడీ చిన్నారులు, తల్లిదండ్రులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చిన్నారుల భోజన అనంతరం చేతి శుభ్రతకు, ఇతర అవసరాలకు నీటి సౌకర్యం లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి నీటిని బిందెలతో తీసుకువచ్చి అవసరాలను తీర్చుకుంటున్నారు. అలాగే రోడ్డు ప్రక్కనే బోరింగ్ ఉండడంతో పాదాచారులు, ప్రయాణికులు, ఇతర గ్రామాల ప్రజలకు అనుగుణంగా ఉండేది. ప్రస్తుతం నీరు రాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే చిన్నారులు చేతులు శుభ్రం చేసుకునేందుకు నానాతంటాలు పడాల్సి వస్తుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాడల్ అంగన్‌వాడీ ఐనప్పటికి కనీసం నీటి సౌకర్యం కూడ లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చేతిపంపును సరిచేయాలని గ్రామస్థులు, మండల ప్రజలు కోరుతున్నారు.

సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

- ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు చేసి సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా మహేశ్, ఉపఅధ్యక్షులుగా శ్రీనివాస్, స్వామినాథ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు అనే సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నాగభూషణం, డ్యాగ నవీన్, నరేష్, శ్రీనివాస్, అంజి, మహేందర్, పోచయ్య స్వామి, వడ్డేపల్లి నాగరాజు, మంకని సంతోష్, చరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులూ పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్, డ్రెనేజ్‌ను ఏర్పాటు చేయాలి

కేంద్ర మంత్రి గడ్కరికి లేఖ వ్రాసిన మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

నియోజకవర్గం పరిధిలో నిర్మిస్తున్న సిద్దిపేట - ఎల్కతుర్తి జాతీయ రహదారిలో భాగంగా రాజ్ గోపాల్ పేట్ గ్రామం వద్ద సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్‌తో కూడిన డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా , జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ వ్రాసారు. ఇటీవల గ్రామ ప్రజలు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుని కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు హరీష్ రావు లేఖ రాశారు. ఈ సందర్భంగా సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట ఎల్కతుర్తి జాతియ రహదారి నిర్మాణంలో భాగంగా రాజ్ గోపాల్ పేట్ గ్రామ పరిధిలో రోడ్డు పక్కన అభివృద్ధి పెరగడం, వాహన రాకపోకలు పెరిగిన నేపథ్యంలో అదేవిదంగా పాదాచారుల పనులు కార్యకలాపాలు కూడ పెరిగాయన్నారు. ఇటీవల గ్రామ ప్రజలు తన దృష్టికి తెచ్చిన విషయాలను కేంద్రమంత్రికి లేఖలో వివరించారు. దీని వలన గ్రామంలో సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్ లేక పోవడం వలన ప్రజలకు అసౌకర్యంగా ఉండి ఇబ్బంది పడుతున్నారని, గ్రామ పరిధిలో 1 కిలోమీటర్ సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైనేజ్ నిర్మాణం చేపట్టడం వలన రోడ్డు మీదకు నీళ్ల రాకుండా, వాహన ప్రయాణాలు రాకపోకలు సజావుగా సాగుతాయన్నారు. వర్షాకాలంలో కానీ ఇతర నీటి ప్రవాహల ద్వారా రోడ్డుపై నీళ్ల నిలవకుండా ఉంటుందని చెప్పారు.

అర్హుల జాబితాలో పేర్లు లేవని అధికారుల నిలదీత

అధికారుల నిర్లక్ష్య సమాధానాలతో సభను బహిష్కరించిన గ్రామస్తులు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని సలాక్‌పూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ ఏజే రహీం, ఏపీఎం బాబురావులు హాజరై ఇందిరమ్మ ఇండ్లు ఆహార భద్రత రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో లబ్దిదారుల జాబితాను పంచాయతీ కార్యదర్శి అశోక్ సభలో చదివి వినిపించడంతో లబ్ధిదారుల ఎంపికలో అనర్హుల పేర్లు ఎక్కువగా వచ్చాయని మాజీ సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి గ్రామస్తులు అధికారులను నిలదీశారు. లబ్ధిదారుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు ఎక్కువగా ఎలా వస్తాయని అధికారులను నిలదీయడంతో తహసిల్దార్ ఏజే రహీం, గ్రామసభ లబ్ధిదారుల ఎంపిక లిస్టు రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా వస్తుందని ఆ లీస్టు వచ్చిన దాన్ని మాత్రమే మేము చదువుతామని చెప్పడంతో గ్రామసభల్లో అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు ప్రకటించడం పట్ల గ్రామసభను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విషయంపై తహశీల్దార్ ఏజే రహీం, వివరణ కోరగా లబ్ధిదారుల ఎంపికలు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏ విధంగా పేర్లు సెలెక్ట్ చేసి పంపిందో ఆ విధంగానే పేర్లు చదివామని ఆయన తెలిపారు. గ్రామ సభలో కొంతమంది పేర్లు రాలేదని తన దృష్టికి తీసుకువచ్చారని. తిరిగి దరఖాస్తు చేసుకోవాలని చెప్పినట్లు ఆయన తెలిపారు. సభను ఎవరు బహిష్కరించలేదని సభ సమయానికి ముగిసినట్లు ఆయన తెలిపారు.

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేయాలి

టీజీయుఈఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్వాల స్వామి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేయాలని టీజీయుఈఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్వాల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షలు ఎస్సి ఈ ఆఫీసు ముందు నిర్వహిస్తుండగా టీజీయుఈఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధు పూల దండేసి గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో కీలకంగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయడంలో తప్పేం లేదని, దీని వల్ల సంస్థకు ఎలాంటి భారం కూడా పడదన్నారు. విద్యుత్ రంగంలో మాత్రం రెండు రూల్స్ అండ్ రెగ్యులేషన్ ఉండడం చాలా దారుణమని, ఆర్టిజన్ కార్మికులందరిని రెగ్యులర్ పోస్టులో కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీవీ ఏసి జేఏసీ జిల్లా కో చైర్మన్ కనకరాజు, కో కన్వీనర్ పెర్క సందీప్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీతారాం, జిల్లా ట్రెజరర్ టి.శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్, నాయకులు వరలక్ష్మి, కవిత, రేణుక, మంగ, సరిత, భూపతి రాజు, విష్ణు, కిషన్, బండ్ల శ్రీను, చెట్కురి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల బిల్లులు రూ.200 కోట్లు మంజూరు

తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ కలిగిన పోలీస్



నవతెలంగాణ -మెదక్

తెలంగాణ రాష్ట్ర పోలీసులు క్రమశిక్షణతో పని చేస్తారని రాష్ట్ర డిజిపి జితేందర్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద సెల్యూట్ బేస్‌ను ప్రారంభించడానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిలు పుష్పగుచ్చాలను అందజేయగా, పండితులు వేదమంత్రాలతో డీజీపీకు స్వాగతం పలికారు. సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని డిజీపీ ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతులో పాల్గొన్న డిజిపి డాక్టర్ జితేందర్ గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ క్రమశిక్షణతో పని చేస్తారని ఆయన కితాబునిచ్చారు. మెదక్ జిల్లాకు మంచి పరేడ్‌గ్రౌండ్ రావడం శుభ సూచకమన్నారు. పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సరెండర్ లీవులు బిల్లుల కోసం రూ.200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఆరోగ్య భద్రతకోసం కూడా రూ.75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపారు. మీకోసం నేనున్నానంటూ డీజిపి.మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు. అమీన్పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి, మండల కేంద్రాలలో కొత్త బిల్డింగుల మంజూరుకు, ఇతర కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరిగిన 100 డయల్ చేయాన్నారు. రాష్ట్రంలో వందకు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

రూ.180 కోట్ల రికవరి

సైబర్ క్రైమ్ డిజిటల్ క్రైమ్ జరిగినప్పుడు 1930ను సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ కేసుల్లో రూ. 180 కోట్లు రికవరీ చేశామన్నారు. రూ.300 కోట్లను వేరే అకౌంట్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్నామన్నారు. ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 వంటలు సేవలందిస్తుందన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలు ఉండే వ్యక్తులు..ప్రతిపక్ష నాయకులకు పోలీసులకు బందోబస్తు కల్పించే రక్షకులన్నారు. .యూనిఫామ్ సర్వీస్‌లో ఉండడంతో కొంతరు వారి సమస్యలు బహిర్గతం చేయలేకపోతున్నారన్నారు. పోలీసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు జిల్లాలో అన్ని మండలాల ఎస్సైలు , కానిస్టేబుల్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి

- పజా పాలన సభలో ప్రభుత్వ తీరును ఎండగట్టిన సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు



నవతెలంగాణ-చేర్యాల

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన సభలో వెంకట మావో ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆయుష్మాన్ భరోసా, భూమిలేని మహిళలకు రూ. 12 వేలు, ఇందిరమ్మ రైతు భరోసా పథకాలను ప్రజలకు అందించకుండా ప్రజా పాలన పేరుతో గ్రామాలలో ప్రభుత్వ అధికారులు నిర్వహించే గ్రామ సభలు లబ్ధిదారులను నిరాశకు గురి చేస్తున్నాయన్నారు. ఈ ప్రజా పాలన సభలతో కాలయాపన తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందని ద్రాక్షగా మారాయని, ప్రభుత్వం ఈ పద్ధతిని మానుకోవాలని, వెంటనే లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను మరోసారి ప్రచారం చేసుకోవడానికి తప్ప లబ్దిదారులకు ఈ ప్రజా పాలన సభల ద్వారా ఏమాత్రం లబ్ది జరిగింది లేదన్నారు. రైతు రుణమాఫీ విషయంలో 2018 నుంచి 23 లోపు రుణం పొందిన రైతులకే వర్తిస్తుందని నిబంధనలను సడలించి బ్యాంకులో లోను తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని, ఇంకా అనేకమంది రుణమాఫీ అమలు కాక ముస్త్యాల గ్రామంలో ఎదురుచూస్తున్నారని, భూమిలేని నిరుపేద మహిళలకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున లబ్ది చేకూర్చే పథకానికి 2023 -24 సంవత్సరం లో ఉపాధి హామీ జాబు కార్డు ఉండి 20 రోజులు పనిచేసి ఉన్న మహిళలకే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధనలను తొలగించాలని, భూమిలేని కుటుంబాలలోని మహిళలకు జాతీయ గ్రామీణ ఉపాధి కార్డు ప్రమేయం లేకుండా ఉపాధి కూలీ, ఇతర పనులు చేస్తున్న మహిళలందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని, ఇల్లు లేని కుటుంబాలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇంటి స్థలం ఉన్న వారికే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని కాలయాపన చేయడమే తప్ప లబ్ధిదారులకు అందించింది ఏమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముస్త్యాల గ్రామ కార్యకర్తలు రేపాక కుమార్, గుండ్ర రవీందర్, ఎండి. ఎజాస్, కొంగరి కృష్ణమూర్తి, బ్రహ్మయ్య, చింత కింది డానియల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఖేలో ఇండియా క్రీడా పోటీలు

నవతెలంగాణ-వర్గల్ : మండలంలోని మహిళా రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో జరుగుతున్న ఖేలో ఇండియా క్రీడా పోటీలు నేటితో ముగిసాయి. అండర్ 17 మహిళా ఫుట్బాల్‌లో గెలిచిన వారికి కప్, సర్టిఫికెట్లను అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుడు ఫాల్గుణ, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తమరెడ్డి అందజేశారు. మహిళా రెసిడెన్షియల్ కళాశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఖేలో ఇండియా క్రీడలలో భాగంగా 6 ఫుట్బాల్ టీములు పాల్గొన్నాయి. వీరిలో ప్రథమ స్థానంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు నిలువగా ద్వితీయ స్థానంలో హైదరాబాద్ మహిళ విభాగం నిలిచారు. బహుమతుల ప్రధానోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శరీరధృడత్వం కలిగిస్తాయన్నారు. క్రీడలలో రాణించిన వారికి చదువులో ఉద్యోగాలలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కన్వీనర్ ఎంజేపీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, ఎస్సై కరుణాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ ఫుట్బాల్ ప్రధాన కార్యదర్శి రగునాథ్ రెడ్డి, గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సభ్యులు చక్రపాణి గౌడ్, సందబోయిన ఎల్లయ్య, ప్రకాష్ గోపాల్, అవినాష్, కళాశాల పిఈటిలు మౌనిక, పాల్గొన్నారు.



ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి

నవతెలంగాణ-మర్కుక్



ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలలో పనిచేస్తున్న (ఎస్జీటీ) ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ అన్నారు. గురువారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మర్కుక్ మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి, మర్కుక్, పాములపర్తి, ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్, భవానందపూర్, దామరకుంట, కర్కపట్ల, తదితర పాఠశాలలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూలై 2023 నుంచి రావాల్సిన పిఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగులో ఉన్న మెడికల్, జిపిఎఫ్, లోన్స్, పార్ట్ ఫైనల్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జల్లెల శ్రీనివాస్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాల్ రెడ్డి, వెంకటయ్య, సీనియర్ నాయకులు కటుకం రాజయ్య, దయాకర్ రావు, వేముల మల్లేశం, శ్రీకాంత్ తదితరులున్నారు .

స్వర్ణ యుగాన్ని తలపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కార్

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ఏడాదిలోనే ప్రతిష్టాత్మక పథకాలతో దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకువచ్చారని కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగాన్ని తలపిస్తుందన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో పర్యటించి అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేద వర్గాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ తదితర సంక్షేమ పథకాలు వర్తింపజేయగా, ప్రస్తుతం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇంటి నిర్మాణం కోసం రూ 5 లక్షలు ఇస్తున్న క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గం గత పదేళ్లుగా ఎవరూ లేని అనాదగా మారిందని, కష్టాలు చెప్పుకునేందుకు కరువైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, వార్డు ఇన్చార్జి రమేష్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాసరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, బలరాం, అజహర్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం

- ఎస్ఐ రవి కాంత్ రావు



నవతెలంగాణ-తొగుట

మైనర్‌లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని ఎస్ఐ రవి కాంత్ రావు అన్నారు. గురువారం మండలంలోని ఘనపూర్ గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ సిబ్బందితో కలిసి ఆటో డ్రైవర్లకు, యువకులకు, గ్రామ ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కారులో ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు సీటు బెల్టు తప్పని సరిగా వాడాలని సూచించారు. ద్విచవా హనంపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ వద్దని తెలిపారు. బైక్ పై త్రిబుల్ రైడింగ్ చేయడం మంచిది కాదన్నారు. మైనర్ డ్రైవింగ్ ప్రమాదకర మని చెప్పారు. వాహనం నడిపేటప్పుడు వాహ నాలకూ సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్



నవతెలంగాణ-కొండపాక

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులకు అందడం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. గురువారం కొండపాక మండలం బంగారం, అంకిరెడ్డిపల్లి, గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు జప్తి నాచారంలో జరుగుతున్న గ్రామసభలో అడిషనల్ కలెక్టర్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు అందరికీ అందుతాయని పేర్లు రానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా వంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. లబ్ధిదారుల జాబితాలో కొందరి పేర్లు రానందున గ్రామ సభలో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి సమక్షంలో గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల వివిధ శాఖల అధికారులు, సిద్దిపేట జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిషన్ వజ్రవ్వ సవిత రమేష్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరా మాట్లాడేది

- ప్రజా పాలన గ్రామ సభలో బిఆర్ఎస్ నాయకుల లొల్లి
- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగని రవి



నవతెలంగాణ-కొమురవెల్లి

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వని అ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాపాలన గ్రామసభలలో లొల్లి చేసి గొడవలు సృష్టించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగని రవి విమర్శించారు. గురువారం మర్రి ముచ్చాలలో ఇంచార్జ్ ఎంపీడీవో వర్మ ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ జరుగుతుండగా అందులో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కోసం, దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల పేర్లను అధికారులు వెల్లడించకుండా బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడి గొడవ సృష్టించి ప్రజలను అయోమయానికి గురి చేయడంతో గ్రామస్తులే వాళ్లపై మండిపడ్డారని తెలిపారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని గుర్తుంచుకోవాలన్నారు. డబుల్ బెడ్ రూం, దళిత, బీసీ బందు పథకాలలో మీరు చేసిన అవినీతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. మీ పాలనలో బిఆర్ఎస్ నాయకుల ఇండ్లలో కూర్చొని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మీ పార్టీ కార్యకర్తల పేర్లను రాసుకున్న సంగతి ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. పదేళ్లలో మీరు చేసిన అవినీతి, అక్రమాలు, నియంత పాలన పై విసుగు చెందిన ప్రజలు కేసిఆర్ పాలనకు చరమగీతం పాడినా ఇంకా మీకు బుద్ధి రావడం లేదన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా వర్తింప చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి గొడవలు సృష్టిస్తే ప్రజలే మిమ్మల్ని తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుఎంటే శ్రీనివాస్, రేపాక మల్లేశం, పాశికంటి కృష్ణ, ఎంటే స్వామి తదితరులు పాల్గొన్నారు

ప్రారంభమైన రెండవ రౌండ్ క్రికెట్ పోటీల

నవతెలంగాణ-సిద్దిపేట



స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ సీజన్ వన్ రౌండ్-2 పోటీలో గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా సహారా, రాజన్న సూపర్ కింగ్స్ జట్లు తలపడగా, సహారా 8 పరుగుల తేడాతో గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ శేఖర్ ను వరించింది. రెండవ మ్యాచ్ మేడిపల్లి ఏ-1 టీం, వారియర్స్ పెద్ద లింగారెడ్డిపల్లి జట్ల మధ్య జరుగగా, మేడిపల్లి ఏ-1 టీం గెలవగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బాబు అందుకున్నారు. మూడవ మ్యాచ్ స్టార్ క్రికెట్ టీం, ఏబి 11 జట్ల మధ్య జరుగగా, ఏ బి 11 5 వికెట్ల తేడాతో గెలిచింది. ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అనిల్ కుమార్ దక్కించుకున్నాడు. నాలుగవ మ్యాచ్ మదీనా 11, కే సి టి జట్ల మధ్య జరుగగా, కెసిటి 6 వికెట్స్ తేడాతో గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ మాజిద్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి, సతీష్, శివకుమార్ రెడ్డి, నరేష్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

సాయి జిడిఆర్‌లో క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ- గజ్వేల్



సాయి జి డి ఆర్ పాఠశాలలో గురువారం క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి అర్జున అవార్డు గ్రహీత అంతర్జాతీయ రోలర్ స్కిటింగ్ క్రీడాకారుడు అనూప్ కుమార్ యమ హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో పదునై ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. క్రీడారంగంలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉందని ఆయన సూచించారు. విద్యకు సాయి జిడిఆర్ పాఠశాల ఎంతో రాణిస్తుందని ఆయన చెప్పారు. ఈ విద్యాసంస్థలు ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తోకల సుధాంశం రెడ్డి, జిడిఆర్ విద్యాసంస్థల ఫౌండర్ విజయలక్ష్మి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొని క్రీడోత్సవాలను ప్రారంభించారు.

గ్రామ సభలో ఇంత నిర్లక్ష్యమేలా మేడం...?

- గ్రామ సభలో లబ్దిదారుల ఆందోళన, పేపర్ చదువుకుంటూ కూర్చున్న స్పెషల్ అధికారి
- అధికారిని తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు

నవతెలంగాణ-మద్దూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత, గ్రామసభను మండలంలోని గాగిల్లాపూర్, గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్పెషల్ అధికారి రాధిక హాజరయ్యారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాల్సిన స్పెషల్ అధికారి రాధిక, గ్రామసభలో ప్రభుత్వ పథకాలలో తమ పేర్లు రాలేదని. ఒకపక్క లబ్దిదారులు ఆందోళన చేస్తుంటే, వారికి సమాధానం చెప్పాల్సిన స్పెషల్ అధికారి రాధిక మాత్రం పేపర్ చదువుకుంటూ తనకేం సంబంధం లేదన్నట్టుగా సాఫీగా కూర్చున్నారు. ఇది చూసి మేడం మేడం అని ప్రజలు ఎన్నిసార్లు పిలిచినా కూడా పట్టించుకోకుండా పేపర్ చదువుకుంటూ సాఫీగా కూర్చున్నారు. ప్రజాపాలన గ్రామసభలపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్పెషలాధికారి రాధికపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

తల్లి తండ్రుల త్యాగం గొప్పది

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పుట్టిన బిడ్డల భవిష్యత్ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోన్న తల్లి తండ్రుల త్యాగం గొప్పదని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో బోజు పోచవ్వ పోచయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పోచమ్మ తల్లి దేవస్థానం కమాన్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జి చెన్నయ్య ,మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు కొంకట నలిని దేవి, డాక్టర్ రవి, పున్నం లావణ్య సది ,వల్లపు రాజు, బోజు సుధారాణి మహేందర్ ,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేశ్వరరావు ,మాల సంఘం అధ్యక్షులు జాల లక్ష్మయ్య, మాల మహానాడు లీగల్ అడ్వైజర్ సావుల రాజమౌళి, సావుల శీను, సెక్రెటరీ బూరుగు సతీష్, బోజు దేవయ్య, కేడం సంజీవరావు, బోజు రాజు, జాల ఆగయా, నలువాల ఆనందం ,చావుల వెంకటస్వామి, కాదాసు రాజు రెండో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అందమైన చేతిరాతతో మెరుగైన అవకాశాలు



నవతెలంగాణ-దుబ్బాక

విద్యార్థులు తమ చేతిరాతను మెరుగు పర్చుకోవడం వల్ల అందమైన చేతిరాతతో భవిష్యత్తులో మెరుగైన అవకాశాలతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఇంచార్జ్ హెచ్ఎం వెంకట కృష్ణమాచారి ఆశాభావం వ్యక్తం చేశారు."జాతీయ చేతిరాత" దినోత్సవం సందర్భంగా గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు,హిందీ,ఇంగ్లిష్ భాషల్లో చేతిరాతపై శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయ బృందం కృష్ణమూర్తి,శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, పద్మావతి, దినేష్,శైలజ, అశోక్,శేఖర్ పలువురున్నారు.

గ్రామసభ బ్యానర్‌పై ఎమ్మెల్యే ఫోటో ఎక్కడ?



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ నిర్వహిస్తున్న గ్రామసభ నిర్వహణ బ్యానర్‌పై స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఫోటోలు లేవని స్థానికులు తహశీల్దార్ శ్రవణ్ కుమార్‌ను ప్రశ్నించారు. రాష్ట్రమంతగా ఒకే విధంగా ఉందని తహశీల్దార్ ఇచ్చిన సమాధానంపై స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామసభ కాదని కాంగ్రెస్ సభల్లా నడుస్తున్నాయని వారు విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విపలమైనట్లు వారు విమర్శించారు. పోలీస్ పహారాలు గ్రామసభలు నడిపించడమేమిటని వారు ప్రశ్నించారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కొమురయ్య, మహేందర్, బైరం శివకుమార్, రామస్వామి, రజనీకాంత్, మధు, లక్ష్మణ్ రావు, అశోక్, స్వామి, బాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్జరీ చేసుకున్న వారికి శాలువాతో సత్కారం

ఘనంగా వెల్‌నెస్ హాస్పిటల్ వార్షికోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి : జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని వెల్‌నెస్ ఆసుపత్రిలో సర్జరీ చేసుకొని రికవరి అయిన వారికి శుక్రవారం ఆసుపత్రియ యాజమాన్యం శాలువాలు కప్పి సత్కరించారు. సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుంచి సర్జరీ చేసుకొని పూర్తిగా కొలుకున్న వారిని సత్కరించారు. పేషెంట్స్‌కి సిబ్బంది ఆట పాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్ ఎండి లలేష్ వెంకటేష్, మెడికల్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, జీఎం లోకేష్ , మార్కెటింగ్ మేనేజర్ డా శివరామక్రిష్ణ, హెచ్ఆర్ డేవిడ్, డా జహీర్, హర్షవర్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పీఆర్సీ అమలు చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ముంద్రాయి, వెంకటాపూర్, నర్మెట, అంక్షాపూర్, బద్దిపడగ, రాజగోపాల్ పేట, పాలమాకుల, గట్ల మల్యాల తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా నంగునూరు ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి. తిరుపతి రెడ్డి వాల్ క్యాలండర్ రిలీజ్ చేస్తూ మాట్లాడారు. జూలై 2023 నుండి రావాల్సిన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగులో ఉన్న మెడికల్, జీపిఎఫ్, లోన్స్ పార్ట్ ఫైనల్స్ బకాయిలు ఉపాధ్యాయులకు రావలసిన కోట్లాది రూపాయలని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్. కనకయ్య, పొన్నమల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. సత్యనారాయణ ,సుశీల, మల్లేశం మండల శాఖ అధ్యక్షులు పొన్న మల హరికృష్ణ, నాగయ్య, మహబూబ్ అలీ, ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, తిరుపతి, రాజిరెడ్డి, కన్యాలాల్, రాజమౌళి, రాజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25న సిద్దిపేటకు మందకృష్ణ రాక



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేటలోని వయోల గార్డెన్స్‌లో ఈ నెల 25న జరిగే 'వెయ్యి గొంతులు లక్ష డప్పుల' సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పెర్క పరశురామ్ మాదిగ తెలిపారు. గురువారం దుబ్బాకలోని డా.బాబు జగ్జీవన్ రామ్ సంఘంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 7 న జరగబోవు 'వెయ్యి గొంతులు లక్ష డప్పుల' మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు కొనసాగిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్ పీఎస్ సీనియర్ నాయకులు ఇస్తారిగల్ల ఎల్లం, ఇస్తారిగల్ల యాదగిరి, మోత్కుపల్లి బద్రి, బెల్ల రమేష్, చెక్కపల్లి మహేష్, దొమ్మాట స్వామి, చెక్కపల్లి సుధాకర్, లింగన్నపేట శ్రీకాంత్, ఇస్తారిగల్ల నరసింహులు, ఇస్తారిగల్ల వంశీ, బెల్లె సాయి ఉన్నారు.

పశుగణ పథకాలకు రూప కల్పన



నవతెలంగాణ-జగదేవపూర్ : పశు గణనతోనే పశు రంగ పథకాల రూపకల్పన జరుగుతోందని వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్ అన్నారు. 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా మండల పరిధి అలిరాజుపేటలో గురువారం పశుగణన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ.. పశు గణన కార్యక్రమం వచ్చే నెల 28 వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి రైతు తమ పాడి పశువుల పోగు నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారాన్ని తెలిపి, సహకరించాలని కోరారు. గ్రామంలో మూడు రోజులపాటు 384 ఇండ్ల సర్వే చేసి, 236 పశు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ పథకాలకు ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. గురువారం మూడవరోజు మున్సిపల్ పరిధిలోని 11 వార్డు నుంచి 15 వార్డు వరకు గ్రామ సభలు నిర్వహించి పలువురు నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు వార్డుల నుంచి 1498 దరఖాస్తులను స్వీకరించినట్లు వారు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కొరకు వీటిని దరఖాస్తు చేసుకున్నారని వారు చెప్పారు. అంతేకాకుండా వార్డుల వారీగా రైతులకు సంబంధించిన రుణమాఫీ సమాచారాన్ని ప్రభుత్వం అందించిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు చందన రవీందర్, అత్తిలి శ్రీనివాస్, సహిన సమీర్, అల్వాల బాలేష్, ఉప్పల మెట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్



నవతెలంగాణ-సిద్ధిపేట

అర్హులు ఎవరైనా ఉంటే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, రానివారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ ప్రజలకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం 23వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. ఈ సభలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సర్వేశ్వర్ రెడ్డి, రవి, అంగన్వాడి టీచర్ వనిత, ఆర్పి లావణ్య, వార్డు నాయకులు నాయకం కరుణాకర్, పల్లె చందు, దయాకర్, అత్తిలి కృష్ణ, ప్రకాష్, వడ్డేపల్లి సూర్యనారాయణ, హైమద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల క్రీడలను గురువారం గజ్వేల్ పట్టణంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో స్పోర్ట్ మీట్‌లో 15 కళాశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటున్నారన్నారు. క్రీడల్లో పాల్గొని మంచి ప్రతిభ చాటాలని ఆయన కోరారు. స్పోర్ట్ పరంగా అనేక ఉద్యోగాల అవకాశాలు వస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రవీందర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలు బడిలోకి

నవతెలంగాణ-వర్గల్ : బడి మానేసిన పిల్లలను తిరిగి బడిలోకి చేర్పించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు సీఆర్ పీ యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఎస్‌సీ సర్వే (అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ సర్వే)లో భాగంగా వర్గల్ మండల కేంద్రంలోని చింతల బస్తీలో ఉన్న బడి మానేసిన ఐదుగురు పిల్లలను గుర్తించి ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేసినట్లు తెలిపారు. పిల్లలు డ్రాప్ అవుట్ కావడానికి ముఖ్య కారణం వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన లేకపోవడమేనన్నారు. వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తిరిగి విద్యార్థులను బడిలో చేర్పించినట్లు తెలిపారు. ఓఎస్‌సీ సర్వే ద్వారా బడి బయట పిల్లలను బడిలో చేర్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు.



వెల్లువలా రేషన్‌కార్డు దరఖాస్తులు

- గ్రామసభలపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు
- స్థానిక సంస్థల ఎన్నికల కోసమే

ప్రచారమంటూ ప్రతిపక్షాల విమర్శలు



నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీల్లో ఈనెల 21 తేదీ నుండి 24 వరకు గ్రామ సభలు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలోని గ్రామాలను నాలుగు భాగాలుగా విభజన చేసి గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక చోటన ప్రజా ప్రతినిధులు,చైర్మన్లు గ్రామ సభలలో పాల్గొంటున్నారు.గణతంత్ర దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డు పథకాలతో లబ్ధిదారుల వివరాలు ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇంతవరకు బాగానే ఉన్నా గతంలో ఇదే ప్రభుత్వ అధికారులు నెలరోజులపాటు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు ప్రతి ఇంటి దగ్గర ఉన్నవి,లేనివి వివరాలు ప్రభుత్వ వెబ్ సైట్లో నమోదు చేశారు. అవే విషయాలను గ్రామసభలో ప్రకటించాలని ముందుగా ప్రభుత్వం అనుకున్నా ప్రజల నుండి వస్తున్న వస్తున్న డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇందులో ప్రధానంగా ప్రతిరోజు ప్రతి సభలో వందల సంఖ్యల్లో రేషన్‌కార్డుల దరఖాస్తులు రావడం అధికారులను ఆశ్చర్యపరుస్తున్నాయి. వేల సంఖ్యలో రేషన్ కార్డులు లేని లబ్ధిదారులు ఉన్నారంటూ అధికారులు తలలు పట్టుకున్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు అధికారులకు లబ్ధిదారులు ఎంపిక కష్టంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. ఇందుకు కారణం రాజకీయ ఒత్తిళ్లు అధికారులకు మించిన భారంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. అభ్యర్థుల ఎంపికల్లో రాజకీయస్తం లేకపోలేదు అని ప్రజలు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూములేని పేదల కోసం ఏడాదికి రూ.12000 చొప్పున ప్రతి కుటుంబానికి అందించే లక్ష్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ముందుకు తెచ్చింది. జాతీయ ఉపాధి హామీలో 2023-24 ఏడాదిలో కనీసం 20 రోజులు పని దినం చేసిన వారికి ఎంపిక చేయమని ఆదేశించింది. ఆ విధంగా ప్రతి గ్రామంలో 5 నుండి 10 మంది లబ్ధిదారులు కూడా లేరని గ్రామసభల వివరాలను బట్టి తెలుస్తుంది. ప్రభుత్వం గొప్పగా చెబుతున్న ప్పటికీ ఆచరణలో గ్రామాల్లోని పేదలను చైతన్యం చేసి ఉపాధిలో పని చేసే విధంగా ప్రోత్సహించలేదని విమర్శలు ఉన్నాయి. కాగా వచ్చే ఏడాది నాటికి లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే వచ్చే స్థానికుల సంస్థల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే ఈ సభలంటూ ప్రతిపక్షం విమర్శిస్తున్నది.

వ్యక్తిగత రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు



నవతెలంగాణ-పటాన్‌చెరు

శతాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత రాజకీయాలకు చోటు లేదని, పార్టీ అధిష్టానం నిర్ణయాలకు నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కోలుకూరి నరసింహారెడ్డి అన్నారు. అధిష్టానం సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడులు చేయడం సరికాదన్నారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరులో ఆయన మాట్లాడుతూ.. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడిందన్నారు. పార్టీలో చేరినప్పటి నుండి నేటి వరకు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతీ పిలుపులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని జయప్రదం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పుట్టిన రోజు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి, సిఎల్పీ నాయకుడు పి.జనార్దన్ రెడ్డికి నివాళులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో సైతం కాంగ్రెస్ పార్టీ జిన్నారం, గుమ్మడిదల నాయకులకు సమాచారం అందించి వారితోనే పాల్గొన్నారని తెలిపారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్ పార్టీలో చేరడానికి జీర్ణించుకోకుండా అసమ్మతి రాజకీ యాలు చేస్తూ కార్యకర్తలను బలి చేయడం సరికాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాం రావు, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, మాజీ డైరెక్టర్ ప్రమోద్, ఆతిక్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో కాకి లక్ష్మి బి.బాలయ్య కూతురు రేఖ పెళ్లి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారి పెళ్లికి పుస్తె మట్టెలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామావత్ రాజు, మాలవత్ బాబు, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, రామావత్ రాజ్యు నాయక్, కాకి రాజయ్య, పాల్గొన్నారు.

లోహిత్ సాయి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత డయాలసిస్ సేవలు

లోహిత్ సాయి హాస్పిటల్ చైర్మన్ అమీరశెట్టి భాస్కర్

నవతెలంగాణ- సిద్దిపేట

పట్టణంలోని తమ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆదేశాలతో ఆరోగ్యశ్రీ ద్వారా కిడ్నీలోని రాళ్ల ఆపరేషన్లు, డయాలసిస్ సేవలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని లోహిత్ సాయి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అమీరిశెట్టి భాస్కర్ తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ గతంలో తమ ఆసుపత్రిలో కార్డియాలజీ, ఆర్థోపెడిక్ సేవలు అందిస్తున్నామని, ఇప్పుడు కొత్తగా యూరాలజీ, నెఫ్రాలజీ సేవలందించడానికి అనుమతి వచ్చిందని తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలో అంబేద్కర్ ఫోటో పెట్టాలి



నవతెలంగాణ-నిజాంపేట

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టాలని మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివలో కోరారు. భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 కావున గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ రచన నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు సంస్థలతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రైవేటు విద్యాసంస్థలు, జెండా ఎగరేసే దగ్గర మహనీయులు అంబేద్కర్ చిత్రపటం పెట్టించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్, యూత్ మెదక్ జిల్లా అధ్యక్షుడు నరేష్, కౌడిపల్లి మండల అధ్యక్షులు కుమార్, నర్సాపూర్ మండల అధ్యక్షులు యాదగిరి గోవు, చిన్న షెంకరంపేట్ అధ్యక్షులు సంజీవ బేగరి, కృష్ణ పాల్గొన్నారు.

ప్రతి వర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రవి.



నవతెలంగాణ-శివ్వంపేట

దేశంలో వెనకబడిన ప్రతి వర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పయనిస్తోందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి అన్నారు. సంవిధాన్ గౌరవ్‌లో భాగంగా గురువారం మండలంలోని చెన్నాపూర్ అంబెద్కర్ కాలనీలో బీజేపీ నాయకులు సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోట్లాది దేశ ప్రజల అభ్యున్నతి, దేశ ప్రగతి కోసం చేపట్టే అంశాలను నాడు రాజ్యాంగంలో పొందుపరిస్తే అవే సూత్రాలను నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆచరిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని గుర్తు చేశారు. మారుమూల గ్రామాలలోని వెనకబడిన ప్రతి వర్గాన్ని మోడీ ప్రభుత్వం ఆదరించి ఆదుకోంటోందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి అశోక్ సాధుల, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకలి బిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు జిల్లా కార్యదర్శులుగా వసంత్, మధుసూదన్

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

ఎస్టీయు జిల్లా జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్

నవతెలంగాణ -మెదక్





ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా ఎస్టీయు అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. వెల్దుర్తి మండలంలోని బండపోసాన్ పల్లి పాఠశాలలో విధులను నిర్వర్తిస్తున్న వసంత్ ను, కొత్తపల్లి పాఠశాలలో విధులను నిర్వర్తిస్తున్న మధుసూధన్‌ను ఎస్టీయు జిల్లా కార్యదర్శులుగా ఎన్నుకున్నట్టు తెలిపారు. పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శులుగా ఎన్నికైన వసంత్, మధుసూదన్ మాట్లాడుతూ విద్యా పరిరక్షణకు, ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషి చేస్తామని, ఎస్టీయు జిల్లా కార్యదర్శులుగా నియమించినందుకు అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, ప్రధానకార్యదర్శి పోచయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

జనవరి 28న కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేటలో ఈ నెల 28న సీనియర్ మెన్ అండ్ సబ్ జూనియర్ బాల బాలికలకు కబడ్డీ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి రమేష్, సీనియర్ అడ్వైజర్ ఎస్ గోపాల్ వెల్లడించారు. పురుషులలో వయసుకు సంబంధం లేకుండా 85 కిలోల బరువు దాటకుండా ఉండాలన్నారు. సబ్ జూనియర్ బాల బాలికలకు 16 సంవత్సరాల లోపు వయసు, 55 కిలోల బరువు దాటకుండా ఉండాలన్నారు. ఈ కబడ్డీ పోటీలలో ఎంపికైన వారు అదిలాబాద్ జిల్లాలో జరిగే పోటీలలో ఫిబ్రవరి 4 నుండి ఏడు వరకు జరిగే పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. అక్కడ ఎంపికైన వారు హర్యానాలో జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు . మిగతా వివరాల కోసం 9010735121 నెంబర్ ను సంప్రదించాలని వారు సూచించారు.

మైనంపల్లి సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చిన్న శంకరంపేట మండలంలో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పండరి గౌడ్ సతీమణి ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొరివిపల్లి, మాదూర్, చెన్నాయిపల్లి, శాలిపేట, గ్రామాలలో పర్యటించారు. అనారోగ్యానికి గురైన కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు, ఇటీవల అకాల మరణం చెందిన కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, శంకరంపేట తాజా మాజీ సర్పంచి రాజిరెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, కామారం మాజీ సర్పంచ్ గడీల సుధాకర్, ప్రభాకర్, మనోజ్ కుమార్, శ్రీనివాస్, చిరంజీవి, గణేష్, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ముగిసిన గ్రామ సభలు



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకై అర్హుల జాబితాలను గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి ప్రకటించారు. ఇందిరమ్మ కమిటీల సమక్షంలో మండల వ్యాప్తంగా అర్హుల ప్రకటన కోసం జరిపిన గ్రామ సభలు గురువారం ముగిసాయి. గ్రామ సభలలో వివిధ పథకాల కోసం నూతనంగా అందిన దరఖాస్తుల వివరాలను స్థానిక ఎంపిడిఓ ఆనంద్ మీడియా కు వెల్లడించారు. మండల వ్యాప్తంగా గురువారం వరకు రేషన్ కార్డు సంబంధిత 682, ఇందిరమ్మ ఇల్లు 385, ఆత్మీయ భరోసా కు సంభందించి 159 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్హులుగా ప్రకటించిన వారి జాబితాలను ఆన్లైన్ ద్వారా పై అధికారులకు పంపడం జరుతుందని, అనంతరం అక్కడి నుంచి అందే ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. అర్హుల లిస్ట్‌లో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దని, ఇది నిరంతర ప్రక్రియని మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



నవతెలంగాణ-శివ్వంపేట

వెనక నుండి వచ్చిన అశోక్ లీలాండ్ వాహనం ఢీకొని ఇరువురికి గాయలైన సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేటలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన కర్రె రాజు తన అత్తగారి ఊరైనా తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామానికి తన స్కూటీ నెంబర్ టీఎస్ ఈఎక్స్ 2968 గల దానిపై బయలుదేరి వెళ్తుండగా మార్గమధ్యలో శివ్వంపేట భారత్ గ్యాస్ గోదాం సమీపంలో వెనక నుంచి వచ్చిన అశోక్ లీలాండ్ నెంబర్ టీఎస్ 11యూఏ 1760 గల వాహనం బలంగా ఢీ కొనడంతో రాజు ఎగిరి కింద పడి గాయాలయ్యాయి. ఇదే అశోక్ లీలాండ్ వాహనం కట్టేలను నెత్తిన పెట్టుకొని రాజన్న వాగు నుంచి శివ్వంపేటకు వస్తున్న పెద్దకోళ్ల లక్ష్మీని ఢీ కొట్టింది. ఆమెకు బలమైన గాయాలు కావడంతో క్షతగాత్రులను 108 వాహనంలో నర్సాపూర్ ఆసుపత్రికి తరలించారు. అశోక్ లీలాండ్ వాహనం డ్రైవర్ మద్యం మత్తులో ఉండి ప్రమాదానికి కారకుడయ్యాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.నరేశ్, మాజీ అధ్యక్షులు మోహన్ కుమార్‌లు పాల్గొని జెండావిష్కరణ చేశారు. ట్రస్మా జనరల్ సెక్రెటరీ సుజాత, ట్రెజర్ చైతన్య, రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వర్గీస్ , డైరెక్టర్ పబ్బోజు సత్యనారాయణ, టోజీన్‌తో కలిసి ఒలింపిక్ ల్యాంప్ వెలిగించి స్పోర్ట్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు, ఆరోగ్యానికి, చదువుకు, మనోల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు అన్నిటిలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కల్లు గీత కార్మికులు.



నవతెలంగాణ-తొగుట

గీత కార్మికులకు లైసెనెన్స్‌లు అందజేసిన శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలని మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో గ్రామనికి చెందిన 9 మంది కల్లు గీత కార్మికులకు మాజీ ఎంపీపీ లైసెన్స్ అందజేసారు. ఈ సందర్భగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో లైసెనెన్స్‌లు మంజూరైనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిలివెరీ రాంరెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, జీడిపల్లి స్వామి, తిరుమ లు, నర్సింలు గౌడ్‌లు ఉన్నారు.

వరదరాజ స్వామిని దర్శించుకున్న మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని వరదరాజుపూర్ గ్రామంలో గల పురాతన దేవాలయమైన వరదరాజ స్వామి ఆలయాన్ని మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్ ,ఆయల చైర్మన్ గోపాల కృష్ణతో కలసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయాన్ని కలయ తిరిగి ,ఆలయ చరిత్రను ఆడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ మహేష్, నాయకులు తుమ్మ కృష్ణ , అంతని నర్సింలు , చారి, తదితరులున్నారు.

పుస్తెలతాడు చోరీకి యత్నించి..పోలీసులకు చిక్కారు



నవతెలంగాణ -దుబ్బాక

రెండ్రోజులుగా రెక్కీ నిర్వహించిన ఇద్దరు దుండగులు ఓ వృద్దురాలి పుస్తెలతాడును చోరీ చేసేందుకు యత్నించి పోలీసులకు చిక్కారు.ఈ ఘటన దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిపూర్ లో ఈనెల 20 న జరిగింది.ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు.. ఇదే గ్రామానికి చెందిన బట్టు లక్ష్మి అనే వృద్దురాలు తన ఇంటి వాకిలి శుభ్రం చేస్తున్న సమయంలో.. ఇదే గ్రామానికి చెందిన జోగు ప్రవీణ్,జోగు భాను అనే ఇద్దరు కూలీలు బైక్ పై వచ్చి వృద్దురాలి మెడలోంచి పుస్తెలతాడు చోరీ చేసేందుకు ప్రయత్నించారు. వృద్దురాలు గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు పట్టుకునేందుకు ప్రయత్నించగా.. నిందితులు బైక్ పై పరారయ్యారు. బాధితురాలు లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ క్రమంలో గురువారం ఉదయం దుబ్బాకలోని శివాజీ విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చోరీకి యత్నించిన నిందితులు పోలీసులను చూసి బైక్‌పై పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా చోరీకి యత్నించినట్లు అంగీకరించారు. దుబ్బాక కోర్టులో హాజరు పరచగా నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

సీపీఎం రాష్ట్ర నాల్గవ మహాసభల సందర్భంగా సంగారెడ్డిలో ప్రజా సాంస్కృతికోత్సవాల కళా ప్రదర్శన



ఇవి కాంగ్రెస్ సభలే



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలు కాంగ్రెస్ సభలుగా ఉన్నాయని బిజెపి గజ్వేల్ మండలం అధ్యక్షులు అశోక్ గౌడ్, నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ అన్నారు. గురువారం ఎంపీడీవో ప్రవీణ్‌కు వినతిపత్రం అందించారు. ప్రజలకు ఉపయోగపడేలా గ్రామసభలు ఉండాలని, కానీ కాంగ్రెస్ గ్రామ సభలుగా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా అధికారులు ఉండకూడదని వారు తెలిపారు. గ్రామ సభల ద్వారా నిజమైన పేదలను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల కోసం గ్రామసభలు పెట్టి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు కార్యకర్తలకు తెచ్చుకునేందుకు ఈ సభలు సమావేశాలు పెట్టినట్లు వారు విమర్శించారు. గ్రామసభలో ఎంపీ రఘునందన్ రావు ఫోటో ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్, కుమారస్వామి, భీమ్ కుమార్, గణపతి, శాతం స్వామి, నరసింహారెడ్డి, గణేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రామసభలు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు దూల్మిట్ట మండలంలోని గాగిల్లాపూర్, సలాక్ పూర్, రేబర్తి, బైరాన్ పల్లి, కూటిగల్, లింగాపూర్, గ్రామాలలో గురువారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి రాధిక, తహసిల్దార్లు ఏజే రహీం, మధుసూదన్, ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీవో వీర రాజు, ఏపిఎం బాబురావు, ఈసీ పరశురాములు, హాజరై ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాల లబ్ధిదారుల లిస్టులను పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, అనిత, రాజు, లు లబ్ధిదారుల లిస్టును గ్రామ సభలో చదివి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా చేర్యాల ఏఎంసి వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నంగునూరు

2025 సంవత్సరానికి సంబంధించిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) క్యాలెండర్‌ను నంగునూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలమాకుల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆవిష్కరణలో పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ పేద పిల్లలు విద్యను అభ్యసిస్తున్న వంటి ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వము మౌలిక వసతులను కల్పించి కాపాడాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు









నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, బీ ఆర్ ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, అదేవిధంగా బిజెపి నాయకులు అశోక్ గౌడ్, బండారు మహేష్, అరవింద్, సందీప్, రాములు, సామాజిక కార్యకర్తలు బాల్ కుమార్, రమణ పాల్గొన్నారు.



కేజీబీవీ పాఠశాలలో...

నెహ్రూ యువకేంద్ర సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కే జి బి వి హై స్కూల్ గజ్వేల్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్‌తో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ధైర్యం, సంకల్పం, దేశభక్తి వారసత్వాన్ని గౌరవిస్తుందని, భారత జాతీయ సైన్యానికి అతని నాయకత్వం చర్యకు స్ఫూర్తిదాయక మన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో ఆడిన క్రీడాకారులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు నాగరాజు గౌడ్, బాలకృష్ణ, కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చకిలం రవి, అధ్యక్షులు కుమార్, చిగుళ్లపల్లి సత్యనారాయణ, బెజగం రమేష్, మద్ది వెంకటేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం



ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన ఆలోచన విధానాన్ని నేటి యువత ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, నాయకులు వలస సుభాష్ చంద్రబోస్, మంద శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, గోవిందు సురేష్, తిరుపతిరెడ్డి, కోనె శేఖర్, మంద సురేష్, పోలవేని కుమారస్వామి, వేల్పుల లక్ష్మినారాయణ, వేల్పుల శంకర్, దూలం శ్రీనివాస్, మహమ్మద్ జాకీర్, భాస్కర్, వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, మంద శ్రీనాథ్‌మహర్షి ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సనత్‌రెడ్డి, బుర్ర రమేష్, బండ జగన్, పూసల రాజశేఖర్, మర్రి అనిల్, కోనవేణి బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

భారత స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 జయంతిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు పూర్ణ చందర్ నేతాజీ చిత్ర పటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన గుణాలైన ఐక్యత, స్వీయ విశ్వాసం, ధైర్యం, సంకల్పం, జాతీయ వాదం, నిస్వార్థత, నాయకత్వం, దార్శనికత, త్యాగ గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం చేసిన త్యాగాలను దేశం ఎన్నటికీ మరిచి పోదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, రామకృష్ణ, స్వామి, వెంకటేశం, శివ రాములు, కిషన్, భాస్కర్, ప్రసాద్, రమేష్, సంతోష్, స్వప్న, పుష్ప లత, లత, లలిత, మాధవి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంపాల రాజేష్ ఆదేశాలతో గురువారం తూప్రాన్ మండల కేంద్రంలో తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మండల కేంద్రంలోని నేతాజి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బీమరి సాయిసమ్మర్, నాయకులు రమేస్, ప్రదీప్, రాజు తదితరులు పాల్గొన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్ల్ల వెంకట్‌గౌడ్, భాస్కర్‌యాదవ్, అజయ్‌కుమార్, యాదగిరిగౌడ్, అజయ్‌గౌడ్, మహిపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటాం



నవతెలంగాణ-శివ్వంపేట

ఆపదలో ప్రతి కార్యకర్తకు కూడ ఎల్లవేళలా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు. ఇటీవలే కంటికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ దావుద్‌ను ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కూడ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని, స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఉంటే మండలం తరుపున మేము పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వారాల గణేష్, బిస్కుంద అంజయ్య, కములయ్య వెంకటేష్, వంజరి గౌరీశంకర్, బిజిలిపురం సత్తయ్య, చాకలి నారాయణ, లస్కర్ ఆంజనేయులు, కమ్మరి ఆచారి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

సీఆర్ పి.గట్టయ్య



నవతెలంగాణ-మెదక్

బడి ఈడు గల పిల్లలందరూ బడిలోనే ఉండాలని సీఆర్ పి.గట్టయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పిల్లలను పనిలో ఉన్నట్లయితే సంబంధిత యజమానులు. విద్యార్థుల తల్లిదండ్రులు చట్టరీత్యా శిక్షకు అర్హులు కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలల్లోని చదువు కొనసాగించాలని పనిలో ఉండరాదని ఆయన పేర్కొన్నారు. సీజనల్ పనుల నిమిత్తం ఇటుక బట్టిల పనుల కోసం వచ్చిన వారిని సందర్శించి మహారాష్ట్రకు చెందిన బడి ఈడు పిల్లలను గుర్తించి యుపీఎస్ శివాయిపల్లిలో, జెడ్పీహెచ్ఎస్ మక్త భూపతిపూర్ పాఠశాలలో మొత్తం 7 మంది విద్యార్థులను చేర్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రఫత్ సుల్తానా, యుపిఎస్ శివాయపల్లికి చెందిన నాగేందర్, పి ఎస్ వెంకటాపూర్ పాఠశాలకు చెందిన పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-వర్గల్

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో సందర్భంగా రోడ్డు భద్రతపై గౌరారం గ్రామప్రజలకు అవగాహన కల్పించినట్లు గౌరవరం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీట్ బెల్ట్, త్రిబుల్ రైడింగ్,రాంగ్ రూట్, అతి వేగం, హెల్మెట్ ధరించడం, వంటి అంశాలపై ఆటో డ్రైవర్లకు యువతకు గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. వాహనాలను నడిపేటప్పుడు వాహన సంబంధిత పత్రాలు ఇన్సూరెన్స్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన ఉన్నట్లయితే రోడ్డు ప్రమాదాల నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గౌరారం గ్రామ ప్రజలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.